విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

102377

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — నవంబరు ౨౩ వ తేది ౧౯౩౬ సోమవారము — అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ } త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. { సంచిక ౫౫

[illegible] = [illegible] సోమవారము = [illegible]

నిలయమునకు కొన్ని సూచనలు

శ్రీమతి సీతాకుమారి గారు.

[illegible]

గ్రంథాలయములోని పుస్తకములు

[illegible]			
[illegible]	40	,,	,,
[illegible]	35	,,	,,
[illegible]	23	,,	,,
[illegible]	12½	,,	,,
[illegible]	12½	,,	,,

హిందూదేశ గ్రంథాలయములందున్న

[illegible]	16 ల. 50వే	[illegible]
[illegible]	16 ల. 30వే371	,,
[illegible]	80వే	,,
[illegible]	78918	,,
[illegible]	73430	,,
[illegible]	94899	,,
[illegible]	64634	,,
[illegible]	43372	,,
[illegible]	41112	,,
[illegible]	34000	,,
[illegible]	32000	,,
[illegible]	25850	,,
[illegible]	25190	,,
[illegible]	20035	,,
[illegible]	18000	,,
[illegible]	16637	,,
[illegible]	14142	,,
[illegible]	13005	,,

[illegible]

[illegible]

పండితుల సాహిత్య గ్రంథాలు

[illegible]

భక్తవచన సాహిత్య

[illegible]

పామరుల కవిత్వం

[illegible]

మన స్త్రీల సాహిత్యము

[illegible]

పిల్లల సాహిత్యం

[illegible]

కం, కాంతాశతకం ప్రత్యేకంగా బాలికలకొరకు నియమింపబడి, ఎక్కువగా పాతివ్రత్యాన్ని బోధిస్తాయి ఇవిగాక వెంకటపార్వతీశ్వరకవుల బాలగీతావళి తప్ప పిల్లలకు ఉత్సాహము కలిగించే వాఙ్మయము చాలతక్కువ ఆంగ్లేయ సాహిత్యంలో "నర్సరీరిమ్సు" వంటిరిమూపా గేయాలు "చిల్డ్రన్సు న్యూస్" వంటిపత్రికలూ "ఫెయిరీటేల్సు" వంటికథలపుస్తకాలు అసంఖ్యాకంగా వున్నవిగనుక మన బాలసాహిత్యం యింకా ఎంతో వృద్ధిపొందవలసియున్నది

ఈనాల్గు శాఖలలోకి చెందక ప్రత్యేకంగా సంగీతపుసాహిత్యం కొంతయున్నది ఈశాఖలో, దక్షిణ భారతదేశమువంతకూగూడ సంగీతభిక్ష పెట్టిన త్యాగరాజకీర్తనలు క్షేత్రయ్య పదములు, జావళీలు, అధ్యాత్మరామాయణ కీర్తనలు మొదలయినవి చేరుతవి సంగీతవిద్యలో వీటితో తులతూగగల గీతములు మరేసాహిత్యంలోనూగూడలేవని కొంతకాలం క్రిందట భారతిలో ఒకవ్యాసం ప్రకటింపబడ్డది

ముగింపు

కనుక మననిలయములో సమగ్రముగా గ్రంథములుండవలెనన్న ఇన్నివిధములైన గ్రంథములనుగూడ చేర్పవలసియున్నది అప్పుడు కాని మననిలయము సంపూర్ణముగా సర్వజనులను సంతోషపరుపజాలదు"

* * * *

[నోటు ఇది శ్రీమతి సీతాపతూరిగారిచే మొన్న మొన్ననే జరిగిన శ్రీకృష్ణదేవరాయలాంధ్రభాషానిలయ వార్షికోత్సవ సందర్భమున చదువబడిన అధ్యక్షోపన్యాసము]

* * * *

గతవార్షిక నివేదిక

కార్యదర్శిగారు గతసంవత్సరములో అభివృద్ధినిగూర్చి చదివిన నివేదికలోని ముఖ్యవిషయములిట పొందుపరచబడుచున్నవి —

మొదట రాజపోషకుల పేర్లను పోషకుల పేర్లను సహాయకుల పేర్లను యావజ్జీవసభ్యుల పేర్లను గౌరవసభ్యుల పేర్లను వినిపించి నివేదిక వత్సరములో కార్యనిర్వాహకుల సభ్యుల పేర్లను సంపతుల పేర్లను చదివివినిపించిరి ఈ కార్యనిర్వాహకులలో మొదట కొంత కాలము కార్యదర్శిగనుండిన శ్రీయుత ఆదిరాజు వీరభద్రరావుగారు మధ్యకాలములోనే కొన్ని అననుకూలములవలన చాలించుకొన్నట్లు నివేదిక [illegible] చెప్పబడినది

సభ్యులు —నివేదికవత్సరములో క్రొత్తగా చేరిన సభ్యులు ౩౨మంది చెల్లు సంవత్సరాంతమునకు ౨౫౦మంది సభ్యులు మిగిలిరి

గ్రంథములు —నివేదిక వత్సరములో క్రొత్తగా ౪౭ గ్రంథములు కొనిరి దానముచే ౨౨ వచ్చెను సంవత్సరాంతమునకు మొత్తము ౪౩౮౨ గ్రంథములుండెను అందు ౩౪౪౦ ఆంధ్ర గ్రంథములు, ౪౦౨ సంస్కృతగ్రంథములు, ౪౬౮ ఇంగ్లీషుగ్రంథములు ౧౫ ఉర్దూ గ్రంథములు ౧౩ అరవము, హిందీ౨, కన్నడము ౩

గ్రంథపఠనము —౨౧౦మంది సభ్యులు చదివిరి చదువబడిన పుస్తకములు ౪౫౮౪ సంవత్సరాంతమందు సభ్యులవద్దనున్న పుస్తకములు౮౩

పత్రికలు —నిలయపుసొమ్ముతో ౧౭ పత్రికలు ముప్పించబడినవి, ౨పత్రికలు దానములు

ఆర్థికవిషయాలు — సంవత్సరారంభములో రూ ౧౦౧౧-౩-౧౧లు నిలవయుండెను ఆదాయము రూ౬౫౯-౧-౦ వ్యయము రూ ౬౯౯-౧-౬లు పోను సంవత్సరాంతమందు నిల్వ రూ ౯౭౦-౬-౫లు చందాలవల్ల రూ ౫౪౩-౧-౦లు ఆదాయము వ్యయములో పత్రికలకై రూ ౭౭-౧౪-౫లు పుస్తకాలకై రూ ౫౧-౭-౩ లు ఖర్చైనవి

సభలు —నిలయపక్షమున మొత్తము ౫ బహిరంగసభలు, ౯ కార్యనిర్వాహకసభలు జరిగెను

మన గ్రంథాలయోద్యమాభివృద్ధి

ఒక ప్రణాళిక

శ్రీయుత కె వి రామారావుగారు మన (నిజాం) రాష్ట్రములో గ్రంథాలయోద్యమము క్షీణదశయందుండుటకు ప్రజల అవిద్య, దౌర్బల్యము, అంతఃకలహములందును, వ్యాజ్యములందును ధనము వినియోగించు ధనికుల స్వార్థపరత ప్రజల అభిమానము లేకుండుట కారణములని చెప్పి, తిరిగి ఈగ్రంథాలయోద్యమము నుద్ధరించి మంచిపునాదిపై నిలువబెట్టుటకై ఈ క్రింది సూచనల జేయుచున్నారు —

ప్రతిజిల్లాలో యీయుద్యమముకు సంబంధించిన ఒక సంఘముండవలెను ఆజిల్లాలో యున్న ప్రతితాలూకాలో దానిశాఖ యుండవలెను. ఆతాలూకాసంఘము తమతాలూకా క్రింది గ్రామములతో ఉపశాఖలు నిర్మించుటకు ప్రయత్నింపవలెను ఇటులే ప్రతిజిల్లావారే పని చేయవలెను తరుపరి, జిల్లాసంఘముల ప్రతినిధుల ముఖ్యసంఘముండవలెను ఈమండలసంఘముద్యమ ప్రసరణము చక్కగా గమనించుచుండవలెను తగుసహాయమునకు ప్రయత్నించుచుండవలెను విద్యా వ్యాపార వ్యవసాయ సంబంధములైన ఉపన్యాసములు వీరివలననే ప్రకారమే జరుగుచుండవలెను ఇంతమాత్రముననే మనకర్తవ్యము పూర్తికాలేదు ఇట్లేర్పరుపబడిన ప్రతిసంఘము అచ్చటి ప్రజలను ప్రోత్సహించి గ్రంథాలయము నకువచ్చునట్లు ఏర్పాట్లు చేయవలెను చదువలేని వారికి చదివివినిపించు ఏర్పాటు నుండవలెను ప్రతిగ్రంథాలయమునందును అవసరమగు ప్రతి భాష యొక్క గ్రంథములుండవలెను ఇట్లు జాతిమతభేదములులేక యీయుద్యమము ప్రస్థలమువారు నిర్వహింపవలయును ఇవిగాక వీలగునంతవరకు గ్రంథాలయములకు స్వంతభవనముల ఏర్పాటుల ఉండవలెను అవకాశమున్న ప్రతిగ్రంథాలయమునందు ఒకపరిశోధకశాఖ యుండవలెను వారాచుట్టుప్రక్కలనున్న చారిత్రకచిహ్నములను సమకూర్చుటచ్చటనే తగు ఏర్పాటుచేయుటయో లేక పైవారికందజేయుటయో జరుగవలెను ఈవిషయమున ప్రభుత్వమువారుసహాయ తోడ్పడిన మన అర్థవిచారక శాఖ (ఆర్కియాలజికల్ డిపార్టుమెంటు) యొక్క భాగము ప్రజలు నిర్వహింప గలుగుదురు యివియన్నియు గాక ప్రత్యేకమీవిషయమును గురించి చర్చించుపత్రిక, తప్పకయుండవలెను ఏగ్రామమునకుదలచిన అచ్చటికిమార్చుటకు వుపయోగకరముగానుండు, కొన్ని ప్రత్యేకగ్రంథాలయములు, సంచారగ్రంథాలయము లుండవలెను వీటిసహాయమున గ్రంథాలయములేనిస్థలమునందు మనప్రచారము జరుగవలెను ఇటులే కొన్ని దేశములందు పుద్యమము జయప్రదముగా జరుపబడుచున్నది.

ఇట్లుయీయుద్యమమును నడుపుటకు ప్రభుత్వమువారియాజ్ఞయే కాదు ముఖ్యసహాయమునపరమ ప్రభుత్వపువితరణశాఖ తెంతఘనముగా పని చేయుచున్నదో యాచిన్నశాఖకూడ ప్రజలయొక్కయు ప్రభుత్వమువారియొక్కయు పోషణమక్రింద ఆక్లే సక్రమముగా నడచుచుండవలెను ఈవిషయమున బరోడాసంస్థానము ఆదర్శముగా గైకొనదగినది ప్రథమమున ఇదిఅసాధ్యమనిపించుట సహజమే పదినిమిషములలో చెప్పిన విషయములు సక్రమముగా నిర్వహింపబడుటకు పదివత్సరములైనపట్టవచ్చును. కాని, ఇదిఅసాధ్యమైనదేమీకాదు ఇది సక్రమముగా నిర్వహింపబడుటకు స్థానికవిద్యావంతుల అభిమానము, పట్టుదల, త్యాగము అవసరము ప్రభుత్వమువారి ప్రోత్సాహదయాదాక్షిణ్యము, త్యాగము ప్రధమావసరము ఇట్టిమనప్రజలలోని అవిద్యను బారద్రోలవచ్చును.

కోట్లకొలదిధనము విద్యావ్యాప్తికై ఇచ్చించి, ఆదివరకున్న అంధకారమును, సునాయాసముగ పటాపంచలము చేయవలసినది మనప్రభువుగారే, అట్టితరివారిదృష్టి గ్రంథాలయోద్యమముపై ప్రసరింపబడిన, ఇకమనచిరకాల శాపం

డేదు. కౌనగాథనిద్రనుండి మనము మేల్కొని ప్రభువుగారిని ప్రార్థించవలెను. ప్రయత్నమునకై నడుముకట్టవలెను

జూబిలీ

మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవము

ఆంధ్రమహాసభ వారికి విజ్ఞప్తి

మహాఘనతవహించిన మన నిజాం ప్రభువర్యుని రజతోత్సవముత్వరలో జరుగనున్నది ప్రజానురంజకులగు ప్రభువుగారియందు తమకుగల గాఢమైనభక్తివలన రాష్ట్రీయులెల్లరును లక్షంలో అద్వితీయమున ఉత్సవముగ్గై ఘోసంగిరి ప్రస్తుత ఆరికడుస్థితివలన దారిద్ర్యములో మునిగియున్న బీదరైతులుకూడ తమశక్తి కొలది త్రుణమో కణమో కానుకగా సమర్పించుకొని రాజుగారియందు తమకుగల భక్తి విశ్వాసములను ప్రకటించిరి. అత్యధిక ప్రేమానురాగములచె బిడ్డలంబోలె దమ్ము పరిపాలించుచున్న ప్రభువుగారిని జయప్రదమగు యిరువదియైదు సంవత్సరముల పరిపాలనాస్మారకముగా జరుపబోవు రజతోత్సవమును వీక్షించుటకై దేశీయులెల్లరును ఉబలాటపడుచుండిరి ఈయుత్సవసమయమున ప్రజాశ్రేయోభిలాషియగు ప్రభువు తమవాంఛితముల దీర్చునని యెందరో యువ్విళ్లూరుచుందురు సుప్రసిద్ధ శ్రీమంతులును, పెద్దపెద్దయుద్యోగులును ఈసంతోషసమయమున గౌరవప్రదములగు బిరుదములు తమకు లభింపగలవనుకొంతచే ఎదురుచూచుచుందురు వణిక్ప్రముఖులు తమ వాణిజ్యాభివృద్ధికై తగుసౌకర్యములేవైనా కలుగగలవనుకొంతతో నిరీక్షించుచుందురు దుర్భరదారిద్ర్యముచే క్రుంగి, కృశించి అకలిమంటచే అల్లాడుచున్న కోట్లకొలది తమదుస్థితివిమోచనమునకై తగుసదుపాయములేర్పడగలవని కొండంతయాశతో ఎదురుచూచుచున్నారు గ్రామీయులగు జనసామాన్యముయొక్క కష్టనిష్ఠురములు కరుణారసపూరితహృదయులగు మనప్రభువుగారికి సావకాశముగా తెలియజాలవుగనుక ప్రజాసామాన్యముయొక్క కష్టసుఖములెరింగి విదేహాస్వవసుకలిగిన ప్రజాప్రతినిధులద్వారా తెలియనుండుటయేగాను మనకులభించిన మహత్తరమైన సువర్ణసమయమున యీయవకాశమును జారవిడువక ఆంధ్రమహాసభవారు జరుగబోవు ఐదవసమావేశములో తీర్మానరూపకముగా, "ప్రజాప్రాతినిధ్యమును" ప్రసాదింపుడని ప్రార్థించుచు మనరాజేంద్రునకు ఏకగ్రీవముగా విజ్ఞప్తి చేయుదురుగాక యని ఆంధ్రమహాసభవారిని ప్రార్థించుచున్నాను

వాసిరెడ్డి సత్యనారాయణ
[మహాదేవపురము]

తుఫానుచే శ్రీశారదాగ్రంథాలయ నష్టము

సహాయమునకై విజ్ఞప్తి

సోదరులారా!

ఈనెల—౧౦—౩౬ తేదీన కొట్టినతుఫానుకు వూరు మునిగెను, అందునబాపట్ల తాలూకాకా వచ్చపడినసంగతి మీకెల్లరు పత్రికలయందు గ్రహించియేయుంటిరి, ఎన్ని పశువులు కొట్టుకపోయెనో ఎంతమంది మనుష్యులు చనిపోయిరో ఎంతనష్టమైనదియు పత్రికల ద్వారా తెలుసుకొంటిరి, తినుటకు తిండి ఉండనిల్లులేక అలమటించుచున్నారము ... గ్రంథాలయము ... ఉన్నకొలది గ్రంథములు సహాయమునకై ... పుస్తకములు నష్టమైపోయెను. ...

అయిదవ నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ, ఆంధ్ర మహిళామహాసభ

ఈమహాసభలు ధాతసం॥ మార్గశిరశు॥ ౨,౩ ౪ లకు సరియగు ౧౨ ౧౩ ౧౪ బహిమన్ ౧౩౪౬ ఫ (౧౫,౧౬ ౧౭ డిసెంబరు ౧౯౩౬) మంగళ, బుధ గురువారములందు షాదునగరము (మహబూబునగరము జిల్లా) లో సమావేశమగును

ఆంధ్రమహాసభకు విఖ్యాత న్యాయవాదులును, శాసన సభాసభ్యులునగు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారు అధ్యక్షతవహించెదరు. ఆంధ్ర మహిళామహాసభకు శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారు అగ్రాసనాధిపత్యము వహించెదరు

ఈమహాసభయందు నిజాంరాష్ట్రాంధ్రుల యభివృద్ధి కత్యావశ్యకములను విద్యా సాంఘిక ఆర్థిక నైతికాదివిషయముల నాలోచించి తీర్మానింపబడును ప్రతినిధిరుసుము ౧—౦—౦ ఆహ్వానసంఘ సభ్యరుసుము రు ౫—౦—౦ లనుతక్కువకాకుండ నిర్ణయింపబడినది మహాసభలో చర్చింపదగిన తీర్మానములుగాని సూచనలుగాని పంపగోరువారు ౧ బహిమన్ ౧౩౪౬ ఫ వరకు గూడా, స్థాయిసంఘమునకుగాని [యం రామచంద్రరావు కార్యదర్శి సుల్తానుబజారు హైదరాబాదు] ఆహ్వానసంఘమునకుగాని పంపవలెను

నోటు —ఖాదీసాయి ప్రదర్శనము, చేతిపనుల ప్రదర్శనము పశువైద్య ప్రదర్శనము ఆరోగ్యమునుగురించి సినిమా ప్రదర్శనము సర్కారి మహకమాలవారిచే జరుపబడును

౨ మహిళామహాసభయందు స్త్రీలు ప్రేమే పాల్గొనవలయును ప్రతినిధిరుసుముకాని ఆహ్వానసంఘ సభ్యత్వరుసుముగాని లేదు

౩ మహాసభ మార్గశిరశు॥ ౨ మంగళవారము ౧౨ బహిమన్ ౧౩౪౬ ఫ నాడు సాయంత్రము ౫ గంటలనుండి ప్రారంభమగును

౪ మహిళాసభకు సంబంధించిన తీర్మానములుగాని సూచనలుగాని శ్రీమతి నడింపల్లి ఇందిరాదేవి [స్థాయిసంఘ కార్యదర్శిని ౧౬౨ సుల్తానుబజారు హైదరాబాదుగారికి] పంపవలయును

వేంకట నారాయణరెడ్డి ఆ సంఘాధ్యక్షుడు

బూర్గుల వేంకటేశ్వరరావు } కార్యదర్శులు
వేంకటరెడ్డి }

ఎం రాఘవేంద్రాబాయి ఆహ్వాన సంఘాధ్యక్షురాలు

కె సుశీలాదేవి కార్యదర్శిని

లను ఋణదాతలు గ్రహించిరి కావున సోదయామయులారా కరుణార్ద్రహృదయులై యీదీనునికి ధనసహాయము చేయుచు గ్రంథాలయమునకును గ్రంథములను ధనమును సాయనుచేయ ప్రార్థించుచున్నాను తమవద్దకువచ్చి ప్రార్థించుచున్నట్లుగనే భావించిసాయము చేయ మరిమరి ప్రార్థించుచున్నాను ప్రస్తుతమునేను కార్తీకబ॥ 30లు వరకు నైజాము రాజ్యములో నుండెదను ఈక్రింది చిరునామాప్రకారము నైజాం దేశస్థులును, వాతమ్మని చిరునామాప్రకారము బ్రిటిషుదేశస్థులును సాయముచేయ ప్రార్థితులు.

ప్రస్తుతము నాచిరునామా

అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ, C/o వి నాగభూషణంగారు ఏజంటు ఓరియంటల్ లైఫ్ ఇన్సూరెన్సుకంపెని॥ సింగరేణికాలరీస్. (దక్కన్) N.S.R,

వాతమ్మని చిరునామా

అవ్వారి నాగశేషయ్య, వంగపురం ప్రత్తిపాడుపోష్టు, గుంటూరుజిల్లా,

M.S.M.R.Y

ఈనాటిచిల్లప్పిని ఆన్నిపత్రికలవారును ప్రకటించి సాయము చేయుదురుగాక యని మనవి

ఇట్లు విన్నవించుకొను విధేయుడు
అవ్వారి సుబ్రహ్మణ్యశర్మ

శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపీవిరూపాక్ష శిష్యులకు హెచ్చరిక

సంస్థాన కార్యదర్శిగారు పంపనది

౯—౧౧—౧౯౩౬ తేదీ యెవరో ఒకశిష్యుడు పీఠాధిపతులనుగురించి యే విషయములు ఆలోచనచేయక అనగా

౧ శ్లో॥ కరాకారయితా చైవ
ప్రేరకశ్చానుమోదకః
సుకృతం దుష్కృతం చైవ
చత్వారస్సమభాగినః॥

అని శ్లోకాను వ్యాయానుకీర్త్య ఆలోచించక వ్రాసినది పూర్వమునుంచి గురుపరంపర్యవచ్చిన భక్తిశ్రద్ధలుగలశిష్యులు పూజలు యేవిధముగా చేయుచుండిరో యిప్పటివరకు అదేవిధముగా జరుగుటను యే నాటి లోపములుండవు శ్లోకమురీత్యా పుణ్యముగాని, పాపముగాని యిటువంటియందు తప్పవు

౨ ప్రకృతస్థితప్తు ఎకాన మతమునుగురించి భక్తిశ్రద్ధలు మా నవశిష్య వర్గరాలను గురించి అప్పటప్పట ప్రచారము చేస్తూయున్నారు విమర్శపరింపబడిన వ్యాసముచూడగా మార్జాలము క్షీరన్యాయముగా యున్నది

గనుక కార్యదర్శిగారు శ్రీవిద్యాశంకరులను గురించి ప్రార్థిస్తూయున్నారు

సెక్రెటరీ పెం సు

GRAMOPHONE SHOWROOM
JAMBAGH

B. G. CHIMALGI

ఫోను రికార్డుల భవనము

అన్ని రకముల తెలుగుగ్రామఫోను రికార్డులు మావద్దదొరకును స్త్రీలువచ్చి చూచుటకు ప్రత్యేకమగు ఏర్పాటుగలదు

బి జి. చిమల్గి
జాంబాగు, హైదరాబాదు దక్కన్,

సెంటినెల్

రక్షణకు ఉత్తమమైన కంపెనీ

1 దాని ఏజన్సీ శాశ్వతపు రిన్యూయల్ కమిషనులును, మొదటిసంవత్సరమునకు చాల ఎక్కువ కమీషను యివ్వబడును
2 బీదలకు ధనికులకు వీలగు అనేక పద్ధతులు
3 ఇతరకంపెనీలకు పోల్చినయెడల మిక్కిలి పోటీ ప్రీమియములు

వలుకుబడిగల

చీఫ్ ఏజంట్లు అండ్ ఆర్గనైజర్సు ధారాళమున, ఆకర్షణీయమైన పద్ధతులమీద కావలయును

వివరములకు

The Sentinel Assurance Co, Ltd ,
Sir Phirozshe Mehta Rd Fort Bombay

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

అమెరికన్, గుండీథర్, అమృతసర్, ఫర్ టోపీలు వగైరా తయారుగా దొరకును

చిన్న బిడ్డలకు నెలరోజుల మొదలు నాల్గు సంII ల వరకు అమెరికన్ శిల్కు, ప్రాకులు అనేక రంగులు చౌకైను స్త్రీల జంపర్లు సిల్కువి దొరకగలవు

రిజిష్టరు నెం 3౨ యిందర్ మల్ బిల్డింగు

పాహెరాహా ఉస్మాని, కోఠీబస్సుస్టాండు హైదరాబాదు.

నోటు —ఆర్డరు పైన ౨౪ గంటలలో తయారుచేసి యివ్వగలము

తెలంగానా వార్తలు

హిందూమతము వదలవలదని హరిజనులకుబోధ

కష్టమువచ్చిన సాయముచేయుటకు మాటనిచ్చుట

ఖమ్మంహరిజనులను హిందూమతమున నిల్పుటకై వరంగల్లుజిల్లా హరిజనసేవక సంఘాధ్యక్షుని యత్నము

(విలేఖరి)

ఖమ్మం ౧౮-౨-౧౯౩౬ —

వరంగల్లుజిల్లా హరిజనసేవక సంఘాధ్యక్షు లగు శ్రీమాన్ వర్మా రాంచంద్రరావుగారును, నారాయణరావుగారును రఘుపతిరావుగారును ఖమ్మమునకు వచ్చి చేసి హరిజనపాఠశాలను పరీక్షించి సెలవు రెండురూపాయల బహుమతు లు మంజూరుచేసిరి. తరువాత హరిజనవాడకు వెళ్లి హరిజనుల కష్టసుఖములను తెలిసికొని ప్రాణముపోయినను మతము వదలవలదని హితబోధలు చేసిరి. వారలకు ఎట్టి కష్టములు వచ్చినను సహాయ్యము చేసెదమని వాగ్దానము చెప్పిన తర్వాత హరిజనులు తమకృతజ్ఞతను వెల్లడించిరి. తర్వాత తేజంగారు వచ్చినవారలకు తేనీరిచ్చి సత్కరించిరి.

చుక్కతెగిన పక్షమురోజులకు తుపానుచేసనష్టము

[స్వకీయవిలేఖరి]

యాచవరం ౫-౨-౧౯౩౬ —

మిర్యాలగూడెం తాలూకాలో చేరిన యాచవరము గ్రామములో ౨౧-౧౦-౧౯౩౬వ నాడు రాత్రి ౨ గంటలకు అద్భుతమగు కాంతిగల చుక్కతెగి దక్షిణదిశగా ప్రారంభమై పశ్చిమదిశకు ప్రయాణము చేసెను. మహాభయంకర దెబ్బవలె ధ్వని వినబడియుండెను. ఆ అనాడు ౧౯౩౬వ బుధవారము సాయంకాలము ౫ గంటలనుండి రాత్రి రెండుయామములవరకు ఉరుములు మెరుపులతో ప్రళయంకరముగ పెను గాలియు విజృంభించెను. దానితో చెట్లన్నియుకూలిన చెరువులు జలార్ణవములైనవి. కొన్నిచోట్ల కట్టలుతెప్పులు చొప్పవాములు నేలమట్టమైనవి. గిరజలంబొల్లి పోటులు గిలి కొట్టుకొనిపోయినవి. అడవులలో చిక్కినవా పశువులు జంతువులుచచ్చెను. గ్రామాలలో ఇండ్లు కూలెను. ఈస్థితి కొలమర్ర కొత్తలూరు కొనసగండ్ల రామడుగు అనుముల పూటుకూరు గొరగరము వల్లగొండ మొదలగు గ్రామములలో సంభవించెను. ప్రతిపూట గిర్దావరులు వచ్చి చింతలను వేలము వేయించుచున్నారు.

వ్యవసాయకులనష్టములు

వ్యవసాయపరిస్థితులు బాగుగలేక శిస్తులకై దారితెన్నులేక ఉపవాసము లాచరించుచున్న రైతులఅందోళన వర్ణనాతీతము. దయామయులగు నిజాంప్రభుత్వమువారు ఈదుర్గతిని విచారించి తమ సహాయము చేయగలరని రైతులు ఎదురుచూచుచున్నారు.

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

మన్నెంకొండ అనాథవిద్యార్థిగృహ వార్షికోత్సవమునకై నొసగినచందాలు

శ్రీయుత మరవరము ప్రతాపరెడ్డి, బి.ఏ.బి.ఎల్ గారు రు ౧౦ శ్రీయుత పండిత ఎం నారాయణరావుగారు రు౫౦, మ రా ఎల్ పుల్లయ్యగారు రు ౧౫, మ రా నృసింహారావు పట్వారి రు ౧౦ మ రా కలువధర్మయ్య అంరపల్లి నృసింహులు రు ౫, మ రా గుడిపల్లి బచ్చన్న రు ౫, మ రా గిరిదావరు నృసింహులు రు ౩ కె ౧౬ బియ్యము ఖాజాపటి హన్మప్ప, కె ౬౫, అమ్మన్న నాగప్ప కె ౨౦ కొండనాగరెడ్డి, కె ౬౦ పూజ రామయ్య

శ్రీరామ మందిరస్థాపనకై ప్రభుత్వానుజ్ఞకై యత్నము

పాల్వంచ సంస్థానవార్తలు

(స్వకీయ విలేఖరి)

బూర్గంపాడు ౧౧-౨-౧౯౩౬

బూర్గంపాడు గ్రంథాలయము

గ్రంథాలయమునకు మామూలుగీతి పత్రికలు వచ్చుచున్నవి కాని మునుపటి యుత్సాహము కానరాదు. చందాలు వసూలు కాకున్నవి. భవన నిర్మాణముమాట తలపెట్టువారలేరు. తిరిగి కమిటీవారు సమావేశమై గ్రంథాలయము నిర్వహ్నము గాసాగవలెను ప్రయత్నించెదరుగాక.

కుకనూరు గ్రంథాలయము

దీనియందు షుమారు ౨౫౧౦ గ్రంథములు వరకుగలవు. కొన్నిపత్రికలు యిప్పుడాగిపోయినవి. చందాలుగాని చదువరులుగానిలేరు. గ్రంథములు పాడగుచున్నవి. బూజు దులుపువారు కూడలేరు. ఇట్లనేయున్న కొంతకాలమునకు గ్రంథములు చెల్లాచెదరపోగలవు. భవనమునకు రెయూరుకాబడిన చట్టము విరిగి కూలుచున్నది. కేంద్రసంఘమువారుగాని సాహిత్యాధికారులుగాని ఈగ్రంథాలయదుస్థితిని పరికించి ఎట్లైనను ఇదియభ్యున్నతిగాంచు ప్రయత్నములాచరించినచో దీనిస్థాపకులసేవ సార్థకము కాగలదు. లేనిచో గ్రంథములు అచిరకాలములో జీర్ణములై రూపుమాయగలవని భయముగ నున్నది.

దమ్మపేటలో టప్పాఖానాకై యత్నము

గన్నపేట సంస్థానమునకలి ముఖ్య గ్రామములలో నొకటి. పోలీసుస్టేషను జంగలు అమీనుకచేరీలుగలవు. లోకపంతు పాఠశాల అవున్నది. వరకనరకలి గాకుంచుటకుపట్టణాల వాటికిసాదలి. అశ్వారావుపేటకు గంపమైళ్లదూరంలో ఖమ్మంరోడ్డుకు ౨ మైళ్లలో నున్నది. ఇచ్చట టపాఖానాకావలయునని ప్రయత్నము సాగుచున్నది. అశ్వారావుపేట వేలినూరు తప్ప యిక్కడెక్కడనుట టపాఖానాలేదు. ప్రజలు ౭హాయిబ్బందులు పడుచున్నారు. టపాఖావారు ప్రజలకష్టము లనాలకించి యిక్కడ టపాఖానా నెలకొల్పిరేని ప్రజా సౌకర్యము పకును, టపాఖానావారికిని లాభదాయకముకాగలదు.

శ్రీరామమందిరస్థాపనకై ప్రభుత్వానుమతి కొరకు

మండపల్లి గ్రామ ప్రముఖులు, భగవద్భక్తులు కొందరు శ్రీరామమందిరమును నెలకొల్పదలచి ప్రభుత్వానుమతికై యత్నించుచున్నారు. శీఘ్రములో సఫలముకావచ్చునని తోచెడి గ్రంథాలయము మాత్రం మామూలురీతిగా కొనసాగుచున్నది.

ములకలపల్లి గ్రంథాలయము

ఇటీవల స్థాపింపబడిన యీగ్రంథాలయమునకు ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, గోలకొండ వచ్చుచున్నవి. ౧౫౦ గ్రంథములు వచ్చినవి. శ్రీమదరం కాపురస్థులు శ్రీ గొట్టిముక్కల గోపాలరావుగారు, కంభంపాటి బసవయ్యగారు రు ౫ల విరాళము వాగ్దానమొనర్చియున్నారు. గృహనిర్మాణమునకు గ్రామస్థులు స్థలము సమకూర్పనిరి. ఇల్లందు కాపురస్థులు శ్రీహీరాలాల్ సేటుగారు (మార్వాడీవర్తకులు) యింటిపైకప్పునకు సరిపోవు టేకు కలప ధర్మముగా నొసంగదలచిరి.

పాల్వంచ గ్రంథాలయం

ఇక్కడి గ్రంథాలయమేర్పడి సంవత్సరమైనది. మాతమైగ్రంథములను తెప్పించుచున్నారు. త్వరలో వార్షికోత్సవమేర్పరచి కొంతకాలాప్రవర్తనము గ్రంథాలయ కల్పింప ఆధ్వర్యులు ప్రూనుకొనుట పసుపు జనము ఇక్కడ మొన్న కాయిమెంటల్ కోర్టు కూడ ఏర్పరచిరి.

భద్రాచలంలో ఆంధ్రమహిళాసభ

ఇక్కడ నవంబరు ౩వ వారములో ౫వ ఆంధ్రరాష్ట్రమహిళాసభ జరుపనెంచికొందరు. విదుషీమణులు బూర్గంపాడువచ్చి యింటింటికి తిరిగి, యువతీమణుల సందర్శించి విరాళములు వసూలుచేసుకొని వెడలిరి. ఇక్కడ స్త్రీలు యీమహాసభను సందర్శించినచో కొంతవివేకోదయము కాగలదు.

చవుదాపాడి గుత్తేదార్ నిరంకుశ చర్య

(విలేఖరి)

మల్లాపురం. ౧౮-౨-౧౯౩౬

కారణమానవపరిస్థితులు

మల్లాపురము గ్రామము భువనగిరి తాలూకాలో చేరి, తాలూకాకు ౩౦ మైళ్లదూరంబునగలదు. అచట వ్యవసాయపరిస్థితులు బాగుగా నున్నవి. రైతులు వ్యవసాయవృత్తులలో నిమగ్నులైయున్నారు. వ్రాసాలు ఉత్తకాలకంటె యెక్కువగా ఫలించినవని వినంబడి మొన్నటి కుంభ వర్షములవల్ల పైరులకు నష్టముకలుగకేమి ఆముదాలు మొవ్వులుకూడ పండగనే ఫలించగలవని రైతులకోరిక. అనుకూలయిప్పుడిప్పుడే రొందుచున్నవి.

ఇదే గ్రామములో కేటిక అయిదుఅరకోవ లక్కిరము చవుదాపాడి (గంపకము మున్న నువిస వస్తువులు) గుత్తేదారువచ్చి ఒకవైశ్యునకు సాలగు రూపాయిలకు కొను ఒకకొట్టునందే చవుదాపాడి వస్తువులు విక్రయించుడని చెప్పిరూపాయలుపుచ్చుకొని అతనిపేర అనుమతిపత్రము యిచ్చి, మరల మొత్తంవ్యాపారస్థులకు మూడురూపాయలకు గుత్తాయిచ్చి మొత్తం కొట్టులకు నాకేపత్రాల యిచ్చుమనగనే, మొదట గుత్తాతీసుకున్న వైశ్యుడు అచటికివచ్చి "యిది యేమి అన్యాయము?" మందలింపగా "నేనిట్లు అన్యాయముచేసితిని నాపై ఫిర్యాదుచేసుకొ"మ్మని చెప్పి వెడలిపోయినాడట. ఇట్లు చిన్నచిన్న పట్టాల్లకుపెళ్ల యిలాంటి కార్యములు చేయు గుత్తేదారులకు పైఅధికారులు కట్టుదిట్టములాచరించుట అవసరము

ప్రాతి ౨౫ సంవత్సరముల పన్ను బకాయిలకై నిరుడు ఒత్తిడి

మెదకుచకిలతలో నూతనాధ్యాయము

(స్వకీయ విలేఖరి)

మెదక్ ౧౬ నవంబరు ౧౯౩౬

"ఇంటిపేరు కస్తూరివారు ఇంట్లో గబ్బిలాల కంపు" అన్నట్లున్నది. అలాగే మెదకుమాత్రం మెదకు "మాభా" మెదకు "జిల్లా" కానిది. నూతనాధికారి, జిల్లాకు చేరేలను పోవంకల్లోగూడా గాంచియుండరు మెదకు అల్లరిజిల్లాకే, అను ధనము [illegible] కాని మెదకుకు అదృష్టచక్రం తిరిగినట్లున్నది పరిస్థితులనుచూస్తుంటే అభివృద్ధికరములగు నూతనవిషయము లెన్నియో సంఘటించుచున్నవి యీవార్త ఒకటొకటిగా మనవిచేస్తా

శ్రీపాపన్నపేట రాణీగారు

శ్రీపాపన్నపేట రాణీగారు కొలదిదినముల క్రితము యిక్కడికి విచ్చేసి తమ భవనమును [illegible] చేయించిరి వారు యిక్కడ సుమారు వార మురోజులుండిరి వారు ఎన్నడు యీ ప్రాంతములకు రాలేదనియు వచ్చినా కొన్ని గంటలు మాత్రముండి తిరగపట్నం వెళ్లియుండిరి [illegible]

[illegible]

మెదకుపురపునర్నిర్మాణము

[illegible]

చారిత్రిక పర్యటనము

[illegible]

రైల్వేబస్సులు

[illegible]

క్రీడలు

[illegible]

రైల్వేబస్సులవిషయమై అధికారులకు విజ్ఞప్తి

మా శంకరంపేట లేఖ

(స్వ వి)

శంకరంపేట ౧౬-౧౧-౧౯౩౬ తా.


వ్యవసాయస్థితిగతులు

ఈయూ ప్రాంతము చుట్టుప్రక్కల అన్ని గ్రామాలలో వరిపంట ఇంచుమించు రూపాయి ఎనిమిది అణాలగంతున సిద్ధమైనవి కోతలు కోయుచున్నారు ఇంతలో ఈవారమునకు ముందు రెండుమూడురోజులు అనావృష్టివలన కొంతవరకు పైరులకు నష్టము సంభవించినది [illegible]

(౧౧ వ పేజీ జూడుడు)

[illegible]





గోలకొండ పత్రిక

ధాతనామ సం॥ కార్తీక శు॥ ౯

సోమవారము

ప్రభువుగారి ప్రజాహితాసక్తి

మహనీయ నిజాం ప్రభువుగారు తమ రజతోత్సవమును ప్రజలు ఏవిధముగ జరుపవలెనను విషయమున ఇంతవరకునుపంపిన యాదేశములు [ఫర్మానులు] నిజముగ మహాఘనతకు అనుగుణములైయున్నవి. ఈవిషయమున వారి మొదటి యాదేశము రజతోత్సవ సందర్భమున ఉత్త ఆడంబరములకై వృథావ్యయము చేయక, కీ॥ శే॥ ఐదవజార్జి చక్రవర్తిగారి రజతోత్సవమువలెనే ఆచరించదగునని కోరియుండెను. ఈ ఆదేశమునను సరించి రజతోత్సవనిధిసంపాదకవర్గము వారు ప్రజలనుండి వసూలుచేయబడిన ఆ నిధిని రజతోత్సవ జ్ఞాపికగా గ్రామోద్ధరణము, ఆదర్శ గ్రామనిర్మాణము, క్షయరోగాశ్రమము, విద్యార్థి వేతనములు, వర్తనాలయములు, శిశుక్షేమ కేంద్రములు, అనాథ శరణాలయములు మున్నగు ప్రజాహితకార్యములకు వ్యయపరచుటకై ఒక ప్రణాళికను నిర్ణయించియున్నారు ప్రభువుగారి రెండవ యాదేశము, రజతోత్సవ స్మారకముగా శిక్షణ కళాశాలను స్థాపించుటకు కోరియుండెను ఇపుడిపుడే వెలువడిన మూడవయాదేశము జనులలో ఎవరెవరు రజతోత్సవసందర్భమున తమగృహములను విద్యుద్దీపాళిచే అలంకరించుకొనదలచిరో, వారందరును అట్టి ఆడంబరాలంకారములను చేయక దానివేమిగులు ధనమును ఒకటిగచేర్చి రజతోత్సవము శాశ్వతముగ స్మరించబడునట్లు, ప్రజాహితకార్యములకై వెచ్చింపవలెనని కోరుచున్నది ఈభావములు రాజశ్రేష్ఠమునకుతగినవి నిజముగ రాజనిన ప్రజలను రంజించువాడేగాని ఆడంబరములకు రాజచిహ్నములతో బెదరించువాడుకాడు

ఇట్లు మొత్తముమీద రజతోత్సవము మూలమున రాష్ట్రములోనిద్రవ్యము ఆడంబరములందును వృథాలంకారములయందును వ్యయముగాక స్థిరఫలమగు ప్రజాహితకార్యములందు వ్యయముకావలయునని ప్రభువుగారికోరికయై యున్నందుచే, యథార్థమైన ప్రజాహితకార్యమనిన అగతికులను, దరిద్రులును, స్వాయముగ అభివృద్ధినొందుటకు అనుకూల పరిస్థితులులేనివారును నగు జనులస్థితిని సంతృప్తికరమైనదానినిగ జేయుటయేగనుక, మన రాష్ట్రమందలి శ్రీమంతులును ధనికులును తమకు అట్టికార్యములు చేయుటద్వారా ఐహికముగ ప్రభుసంతృప్తియు, పారలౌకికముగ భగవత్సంతృప్తియు సాధించుటకు అవకాశము లభించినదని సంతోషముతో శక్తివంచనయు, విత్తశాఠ్యమునులేకుండ రజతోత్సవ స్మారక ప్రజాహితకార్యనిధిని అత్యధికముగ వృద్ధిచేయుదురుగాకయని ఆశించుచున్నాము ధనవంతులకు ధనమున్నందుకు ఆధనము సద్వినియోగము చేయుటవలన కలుగు ఆత్మానందమునకు తుచ్ఛభోగములకై చేయుటవలన కలుగుసుఖము ఎంతమాత్రమైనను సాటికానేరదని గొప్పగొప్ప త్యాగులకును పుణ్యపురుషులకును నెలవగు భారతభూమియందలి ధనవంతులకు పదేపదే చెప్పవలసిన అవసరముండరాదు ఇపుడుచెప్పవలసినదంతయు ప్రజాహితమునకై ధనము ఒకచో సేకరింపబడినతర్వాత అది పూర్వకాలముకంటె అనేకవిధముల భిన్నమైన ఆధునిక పరిస్థితులందు స్థిరఫలమునూ అత్యవసరమునునగు ప్రజాహితములెవ్వియో సరిగానిర్ణయించుకొని, అట్టికార్యములకే ఆధనము వ్యయపరచబడునట్లు ధనమిచ్చినవారలు శ్రద్ధవహించవలెననిమాత్రమే. ధనముయొక్క సద్వినియోగమనునది దేశకాలపరిస్థితులనుబట్టి నిర్ణయించబడదగినదే. వసూలగు నిధియంతయు అట్టిస్థిరములగు ప్రజాహితములకు వసూలగుధనమునుబట్టి సాధ్యములనిపించు నన్నింటికి మూలధనగా వినియోగించి, వాటిని సరియైన ట్రస్టీలచే నడుపబడుసంస్థలుగజేసి ప్రతిసంవత్సరము వాటికై అవసరములగు వ్యయములకును తగినవర్పాట్లనుచేయుట చాల మంచిది

ఆంధ్రసోదరీ సమాజము

[ఒక విలేఖరి]

౧౫-౧౧-౩౬ ఆదివారము సాయంకాలము ౪ గంటలకు శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయమున శ్రీమతి డాక్టరు లక్ష్మీనరసమ్మగారి యధ్యక్షతనుజరిగెను బాలికలప్రార్థనాగీతములతో కార్యక్రమమారంభమైనది శ్రీమతి కంభంపాటి శారదాంబగారు అధ్యాత్మరామాయణకీర్తనలు త్యాగరాయకృతులును పాడిరి శ్రీమతి బి రత్నమ్మగారు ఫిడేలువాయించి పాటలుపాడిరి శ్రీమతి సీతాకుమారిగారు విద్యావిషయమునను శ్రీమతి కల్వకుంట సరస్వతిగారు చేతిపనులను దేశీయవస్తువులను దంపుడు బియ్యమును గురించియును నడింపల్లిసుందరమ్మగారు దీపావళివిషయమునను అధ్యక్షురాలు కేశపరిక్రమలనుగురించియును ఉపన్యసించిరి శ్రీ కొమ్మరపు సరస్వతియను బాలికచక్కగాపాడి హార్మోనియంవాయించెను కృతజ్ఞతావందనానంతరము పసుపుకుంకుమ పండ్లు తాంబూలములిచ్చి వచ్చినవారి సత్కరించిరి

బాలికలకు సర్కారుబడి అవసరము

కంగగిరి అజారు ౩౦ —

ఈగ్రామము గంగావతి తాలూకాలో చేరియున్నది. జనసంఖ్య ౪౫౦౦లు వీరిలో ౧౫౦౦లవరకు మహమ్మదీయులుకలరు పురాతనకాలములో ఇదిక్షేత్రముగా భావించుచుండెడివారు! గ్రామములో ౭౦ దేవాలయములుకలవు ఒకప్రాథమిక పాఠశాలకలదు మొదట బాలికల పాఠశాలయుండెను కాని తీయబడివేసినది కొగణముగోచరము విద్యాభ్యాసాపేక్షకలవారు సుమారు రెండువందల బాలికలుగలరు విధిలేక నొకఖాసీపాఠశాలను పెట్టించుకొని చాల, బాలికలకు కన్నడము గఱపుచున్నారు

ఐదవ ఆంధ్ర మహాసభ; మహిళామహాసభ

షాద్‌నగరం: (రైల్వేస్టేషన్)

౧౨,౧౩,౧౪ బహమన్, ౧౩౪౬ఫ (మార్గశిరశు॥ ౨-౩-౪) తేదులలో జరుగును

అధ్యక్షుడు

శ్రీయుత కొండా వేంకటరంగారెడ్డిగారు హైకోర్టువకీలు

అధ్యక్షురాలు.

శ్రీమతి బూర్గుల అనంతలక్ష్మీదేవిగారు

నిజాంరాష్ట్రాంధ్రులందరు పాల్గొనదగిన మహాసభ

ప్రతినిధులు కాగోరువారు స్థాయిసంఘ కార్యాలయము (తూప్రుబజారు) న రుసుము చెల్లించి రశీదులు పొందవలయును పరస్థానికులకు భోజనాది సదుపాయము లుచితముగా చేయబడును

ఆహ్వాన సంఘము

రాఘవేంద్రబాయి, అధ్యక్షురాలు	వేంకట నారాయణరెడ్డి, అధ్యక్షుడు
కే సుశీలాదేవి, కార్యదర్శిని	బూర్గుల వేంకటేశ్వరరావు, కార్యదర్శి

కన్నీరు!

నాయకా! నాయకా!
నాయమా నీకిది,
నడి సంద్రమున మమ్ము
వీడి దివి కేగ!

నీ గుండె మోసమ్ము
నీ దేశ హృదయాన
అంధకారము నింపె
ఆశ లడుగంటె!

నాయకా! నాయకా!
నాయకా! యశశోక
నాగాలె దశదిశల
నల్లమబ్బాయె!

ఏదిక్కు తోచక
నీదివ్య తేజస్సు
తుదిసారి కనగోరి
తూలివచ్చిన జనులు

ఎంత మాటాడినా
వంతయే మిగిలె!
"హా! 'దేశభక్తుడ'"
హా! 'ధర్మవీరుడ'"

నీదేశ నావికుల
కాదేశ మికలేద"
అని పొగిలి తుదివిధుల
నాచరించెడువేళ

అది గాంచి ఇంద్రుడే
అశ్రువుల్ కురిసె!

నాయకా! నాయకా!
నాయమా! నీకిదీ,
నడిసంద్రమున మమ్ము
వీడి దివికేగ!

—"పెట్టి"

---

*"దేశభక్త శ్రీ వామన నాయకులు యీఆశ్వీజబహుళ ఏకాదశినాడు హృదయ దళన మాగిపోయి పరమపదించినారు అరోజు ఉదయం నుంచి ఆకాశమంతా మబ్బులతో కప్పబడియుండి శ్రీవారి అంత్యసంస్కారము జరుగుతూ ఉన్నప్పుడు వర్షబిందువులురాలినవి మహార్షులు వీటిని దేవేంద్రుని అశ్రువులుగా భావిస్తారు

వామనాయకు మరణ కృత విషాదము

— వ తైదినాడు హైద్రాబాదు [ఉస్మాబజారు] లోగల వీరశైవసమాజపక్షమున శ్రీయుత శ్రీనివాసరావు మదుసూరుకర్ [వకీలుహైకోర్టు] గారి అధ్యక్షతన సమావేశమై "బీదలకు కల్పవృక్షము నిజమైన దేశసేవపరాయణుడు, పుమాసరస్వతి" యగు ధర్మవీర దేశభక్త వామన నాయకుగారి నిర్యాణముచేత మాకుగల్గినశోకమును ప్రకటించు తీర్మానము చేసిరి

ఈసమాజమువారు కీర్తిశేషునికి కైలాసప్రాప్తి గల్గుటకు భగవంతునిప్రార్థించుచు, వారిఆత్మకుశాంతిని వారికుటుంబమునకు దుఃఖోపశమనమును ప్రసాదింప సర్వేశ్వరుని ప్రార్థించుచున్నారు.

హైద్రాబాదు సనాతనధర్మసంస్థపక్షమున గౌలిగూడెం రామమందిరములో శుక్రవారము ౯ తై సాయంత్రము, కీ॥ శే॥ ధర్మవీర వామన నాయకుగారి చిత్రపటమును దివాన్‌బహాద్దరు అరవముద్దు అయ్యంగారు ఎం ఎ ఇ ఆ డ్వోకేటుగారి పూలమాలచే అలంకరించిరి

తర్వాతస్వామి మంగళానంద సరస్వతిగారు కొన్ని మంత్రములు పఠించిరి ఆపైనసంస్థవారు కీ॥ శే॥ ని ఆకస్మికమరణమునకు తమదుఃఖమును ప్రకటించుచు కీ॥ శే॥ ని ఆత్మ శాంతికిని స్వర్గప్రాప్తికిని వారికుటుంబమునకు దుఃఖోపశమనమును ప్రసాదించుటకును పరమేశ్వరుని ప్రార్థించిరి.

౧౦ తైనాడు నిజాంరాష్ట్ర తాత్కాలిక ఆర్యవైశ్యసంఘమువారు "హైద్రాబాదు నగరవాసులగు ఆంధ్రవైశ్యుల" విచారమును తెలుపుచు కీర్తిశేషునిఆత్మకుశాంతి, వారికుటుంబమువారికి దుఃఖోపశమనమును ప్రసాదింప భగవంతునిప్రార్థించుచు తీర్మానించి సదరుతీర్మానమును కీర్తిశేషునికుమారుడగు శ్రీధరనాయకు [బి ఏ బ్యారిస్టరు] గారికి పంపనిశ్చయించిరి

వివేకవర్ధని సభ

౧౩ తైది ౧౩౪౬ మంగళవారము సాయంకాలము వివేకవర్ధని మైదానములో హైద్రాబాదు నగరమందలి ౧౧౫సంస్థల శోకమును వెల్లడించుటకు బ్రహ్మాండమైన సభ జరిగెను ౨౦౦౦ మంది జనమువచ్చియుండిరి రాజా ధనరాజగిర్జీగారు అధ్యక్షతవహించిరి సరిగా ౪గం లకు ఓ క మూర్యాడీ కీ॥ శే॥ నాయకుగారిని గూర్చిన పద్యములు చదివిరి రామేశ్వరనాథుగారు నాయకుగారి స్మరణమునకై శోకమును దెల్పుచు, కీర్తిశేషుని ఆత్మశాంతికొరకు ప్రార్థించుచు, వారికుటుంబమునకు సమాశ్వాసనము తెల్పవలెనను తీర్మానమును ప్రతిపాదించిరి .....

మొదటి దినము

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు నవంబరు ౨౧

సుమారు ఏడు సంవత్సరముల కాలానంతరము పేరు సంపాదించుకొనియున్న నగరమందలి విశాలమైన ప్రదేశమునందు శ్రీ కాశీనాథరావు వైద్య ఎం.ఏ., ఎల్.ఎల్.బి., అడ్వొకేటుగారి అధ్యక్షతను నిజాంరాష్ట్ర ప్రజాపక్ష విద్యామహాసభ తృతీయ సమావేశము జరిగినది. జిల్లాలనుండి విచ్చేసిన ప్రతినిధులును, ప్రేక్షకులును, నగర ప్రజలును అత్యధిక సంఖ్యాకులుగా సమావేశమునందు పాల్గొని. వీరిలో ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులగు నవాబు ఆగ్హరు యార్జంగు బహాదురు, సిటీ కాలేజి ప్రిన్సిపాలుగా యున్నవారు అజంసాలి, ఉస్మానియా విద్యాశాఖ ఇన్స్పెక్టరుగు మౌల్వీ అలీ అక్బరు సాహెబు, నిజాం కాలేజి ప్రొఫెసరుగు నీలగిరి హనుమంతరావు, రాజా పన్నాలాల్ మౌల్వీ అక్బరు అలీఖాన్ శ్రీ రామచంద్ర నాయకు, శ్రీపతిరావు పత్కీ, మాడపాటి హనుమంతరావు, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణారావు, మాదిరాజు రామకోటేశ్వరరావు గారలు ముఖ్యులు.

సమావేశము బాలికల ప్రార్థనతో ప్రారంభమయ్యెను. ఆహ్వాన సంఘాధ్యక్షులగు రాయి గణపతిలాలుగారు ఆహ్వానసంఘపక్షమునను తమపక్షమునను, తమపక్షమునను పూర్వప్రదేశముల నుండి విచ్చేసినట్టియు సమావేశమునందు పాల్గొనినట్టియు, జిల్లా నగర ప్రతినిధులకును, ప్రేక్షకులకును హృదయపూర్వకముగ స్వాగతము నొసగుచు తమ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును ప్రారంభించిరి.

వీరు తమయుపన్యాసము నందు క్రమముగా ప్రభుత్వమువారు విద్యాసమస్యలందు శ్రద్ధను చూపి అభివృద్ధి విద్యాభివృద్ధికై గావించుచున్న కృషిని ప్రశంసించుచు మాతృభాషద్వారా విద్యాప్రదానము గావించవలసినదని పరమ ముఖ్యవిషయము. నిర్బంధ ప్రారంభవిద్య వెంటనే యాచరణలో పెట్టి జనసామాన్యమునందు విద్యాప్రచార మభివృద్ధిగావించవలయుననియు విద్యాలయములందు ప్రబలుచున్న నిరుద్యోగ సమస్యను నివారించుటకు ప్రభుత్వమువారు గావించుచున్న కృషి ప్రశంసనీయమనియు తెలిపిరి. శ్రీ గణపతిలాలుగారు తమయుపన్యాసమును ముగించుచు శ్రీ కాశీనాథరావు వైద్యగారి గుణసౌజన్యములను ప్రశంసించుచు వారు మహాసభాధ్యక్షులుగా నెన్నుకొనబడినందులకు ప్రతిపాదించిరి.

అధ్యక్షుని సూచన

శ్రీ రామచంద్ర నాయకుగారు ప్రతిపాదనకు బలపరచుచు నేడు ప్రపంచమునందు రాజకీయ ఆర్థిక విద్యామహాసభలకు ప్రాముఖ్యత కలదో నిరూపించుచు యిట్టిమహాసభలను సమావేశపరచి దేశమునందుండు ప్రజలు జరుగుట లేకపోవుటచేత యున్నవారో తెలియుండవలయునని తెలిపిరి. నిజాం రాష్ట్ర ప్రజాపక్ష విద్యామహాసభ ప్రస్తుతము ఈ మహాసభ మూడవసమావేశము మూడు ఎనిమిది సంవత్సరముల కాలము గడచినప్పటికిని నేడు సమావేశపరచుచున్నను దానిని జీవముతోను వృద్ధి ప్రకటింపగలిగినందుకు గర్వింపవలసి యున్నదని తెలిపిరి. ప్రతిపాదిత అధ్యక్షుని విషయమై తెలుపుచు యీనాడు విద్యామహాసభ ప్రత్యేకత వహించి సమర్థతతో అధ్యక్షమహాసభను జయప్రదముగా నొనరించిన వైద్యగారికి చిరకాలమునుండియు విద్యా సమస్యలయందు గల అభిరుచిని, ప్రత్యేకత్వమును చాటి వారు సూచనపడవలసిన వహించవలసియున్నదనియు, వారి ప్రత్యక్షమున మహాసభ విజయప్రదముగా జరుగగలదని తెలుపుటయే, రాష్ట్రీయావసరముల విషయమై సమర్థతను అర్హతను సంపాదించు గాకయనియు నుడివిరి.

రాజా పన్నాలాలుగారు ప్రతిపాదనను బలపరచుచు శ్రీ వైద్యగారు తమజీవితమును విద్యాసమస్యలకై త్యాగముగావించినారని కడచిన దినములలో వారి కంఠమునుండి విద్యాభివృద్ధికొరకై పడిన శ్రమయు మహాసభలో ఉపన్యాసము తెలుపుట ...

ప్రజాపక్ష విద్యామహాసభ

తృతీయ సమావేశ కార్యక్రమము

యుండినవనియు వీరికంటె సభాధ్యక్షత వహించుటకు సరియైనవారు లేరనియు నుడివిరి.

పండిత రామాచార్యులుగారు మాట్లాడుచు నేడు భారతదేశమునందలి అన్ని ప్రాంతములందును విద్యాసమస్య విద్యావంతుల నిరుద్యోగ సమస్య ప్రాముఖ్యత వహించియున్నదనియు ఈసమస్యలను విచారించుటకే శ్రీనిజాం ప్రభుత్వమువారు కీ॥శే॥ మెకంజీగారి సభ్యత్వముతో కూడిన యొక విచారణసంఘమును నేర్పరచుట చేసినదనియు విచారణ నివేదికయు నిజాం ప్రభుత్వముగారి అంగీకారముతో ప్రకటింపబడినదనియు విద్యాసమస్యలకెట్టి ప్రాముఖ్యత గలిగియున్నదియు యీసందర్భమునందు మహాసభయొక్క ప్రాముఖ్యత అధికమైయున్నదనియు, ఇట్టిమహాసభ అధ్యక్షత వహించుటకు శ్రీ కాశీనాథ వైద్యగారు తగినవారనియు తెలిపిరి.

మౌల్వీ అక్బరు అలీఖాన్ సాహెబుగారు విద్యాసమస్యల ప్రాముఖ్యతను నిరూపించుచు వైద్యగారు సభాధ్యక్షులుగా నుండువారు కాంతివ్యాపారేచ్ఛ దయు లైనవారుగా నుండవలయుననియు శ్రీ వైద్యగారికుండుటకు అర్హులనియు సూచించిరి.

వరంగల్లు జిల్లా అంగ్రనాయకులగు శ్రీమాడి రాజా రామకోటేశ్వరరావుగారు బలపరచుచు శ్రీ వైద్యగారికి నిజాంరాష్ట్రమునందలి అన్ని మతముల చెందిన ప్రజలతో సన్నిహిత సంబంధము గలిగియుండుటచే వారు సభాధ్యక్షత వహించుటకు వారే తగినవారని తెలిపిరి.

ప్రతిపాదన ఆమోదించబడిన యుపన్యాసములు ముగిసిన పిమ్మట ఆహ్వాన సంఘాధ్యక్షులు ప్రార్థనపై ప్రతినిధి ప్రేక్షకకరతాళధ్వనుల మధ్య శ్రీ కాశీనాథరావు వైద్యగారు అధ్యక్షపీఠమలంకరించి తమ అధ్యక్షోపన్యాసమును హిందుస్థాని భాషలో యింగ్లీషునందు పఠించిరి [అధ్యక్షోపన్యాసము యొక్క వివరములు వేరొకచో ప్రకటింపబడినవి]

అధ్యక్షోపన్యాసము ముగిసిన పిమ్మట ౧౧ గంటలకు మొదటి సమావేశము ముగిసెను.

హైదరాబాదు నవంబరు ౨౦

నేటిసాయంత్రము ౩-౦౦ గంటలకు నిజాంరాష్ట్ర ప్రజాపక్ష విద్యామహాసభయొక్క ౩వ సమావేశము శ్రీ కాశీనాథరావు వైద్య ఎం.ఏ. ఎల్.ఎల్.బి. అడ్వొకేటుగారి అధ్యక్షత మరల సమావేశమయ్యెను.

సమావేశ ప్రారంభమున అధ్యక్షులు దిగువతీర్మానమును ప్రతిపాదించిరి.

"మహోత్కృష్టత వహించిన శ్రీనిజాం ప్రభువుగారియొద్ద యీమహాసభవారు తమవిశ్వాసము రాజభక్తిని ప్రకటించుచున్నారు"

ఈ తీర్మానమును ప్రతినిధులు ప్రేక్షకులు ఏకగ్రీవముగా నంగీకరించిరి.

మహాసభా నివేదిక

పిమ్మట మహాసభ స్థాయిసంఘ కార్యదర్శులగు శ్రీలక్ష్మణరావుగారు బి. ఏ., ఎల్.ఎల్.బి. గారు శ్రీలక్ష్మణరావుగారు శ్రీమాడపాటి హనుమంతరావుగారు సంయుక్తకార్యదర్శులుగా తయారుచేసిన స్థాయిసంఘము నివేదికను చదివిరి.

దేశనాయకుల మరణమునకు సంతాపము

పిమ్మట అధ్యక్షపీఠమునుండి దిగువ సంతాప తీర్మానము ప్రతిపాదింపబడెను:-

ఈ మహాసభవారు

[౧] శ్రీమాన్ పండిత కేశవరావు

[౨] శ్రీమాన్ ధర్మవీర దేశభక్త రామనాయుడు చంద్ర నాయకు

[౩] పండిత లింగరాజు వెంకట

[౪] మౌల్వీ మహమ్మదు అలీఖాను బహదురుగారల దేశభక్తిని సేవానిరతిని ప్రశంసించుచు వారల యకాలమరణమునకు తమ సంతాపమును వెల్లడించుచున్నారు"

ఈతీర్మానమును శ్రీ అధ్యక్షులవారి యాదేశమునకు సభికులు లేచి నిశ్శబ్దముగ నిలచి యేకగ్రీవముగా నంగీకరించుచు తమ హృదయపూర్వక గౌరవమును ప్రకటించిరి.

వ్యాయామ పరిశ్రమ

వరంగల్లు జిల్లా ప్రముఖులగు శ్రీరంగనాథరావుగారు దిగువతీర్మానము ప్రవేశపెట్టిరి.

౩ (అ) వ్యాయామపరిశ్రమవిద్య జనసామాన్యమునందు ప్రచారముచేయుటకు వచ్చునట్టి పాశ్చాత్యవ్యాయామ పద్ధతులకంటె సాధారణముగ కల స్వదేశములోనియుండే ప్రాచ్యవ్యాయామపద్ధతులుగూడ పాఠశాలల యందు ప్రవేశపెట్టబడుట ముఖ్యమని యీమహాసభవారు అభిప్రాయపడుచున్నారు.

(ఆ) ప్రజాసామాన్యారోగ్యమునకు ఆటంకములు గలిగించుచున్న గవర్నమెంటు ఖుద్దారుగారి నిబంధనలను వెంటనే తొలగించవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు"

అఖాడా నిబంధనలు అన్యాయమైనవి

శ్రీరంగనాథరావుగారు తీర్మానమును గూర్చి ఉపన్యసించుచు ప్రస్తుతము పాఠశాలలందు పాశ్చాత్యపద్ధతులననుసరించి మాత్రమే వ్యాయామపద్ధతులు నేర్పబడుచున్నవనియు భారతదేశవ్యాయామములను యుందు తావీయలేదనియు. భారతకార్యమును క్రమముగా యుద్ధరించుటకు మనదేశవ్యాయామములను అనుసరించవలెననియు ఆసందర్భమున మహాసభవారు పాఠశాలలందు వ్యాయామశిక్షణచేయవలయుననియు తెలిపిరి. వీరు అఖాడాల విషయము ప్రస్తావించుచు ఆనిబంధనలు అఖాడాలకు నిర్బంధము లేకుండ ప్రస్తుతము నగరమునందలి యీసమస్యలన్నియు వ్యాయామపరిశ్రమలయములు (అఖాడాలు) మొత్తమే యన్నవలసినవనియు ముఖ్యముగా జిల్లాలప్రజలకు విషయమున గలుగు చెందుచున్నవి మేమలయేయుండవలయును ఈ నిబంధనలు ఒకనియమమునకు ఆవలనున్నవి తెలిపిరి.

పిమ్మట శ్రీ వరదారెడ్డిగారు యీతీర్మానమును బలపరచుచు భారతప్రాచీనవీరుల చారిత్రమును సేకరించినవారై భారత నారీమణులను దేహబలమును వారిధైర్య స్థైర్యములను పేర్కొనిరి. నేడు ప్రపంచమంతటను దేశీయ దేహబలమును పెంపొందించుటకు గూర్చి యాదేశ ప్రభుత్వములు నిరంతరకృషి సలుపుచున్నవనియు హిందూదేశమునందు యితర ప్రస్థానములు నాయకులు ప్రభావమును ప్రయత్నించుచున్నారనియు తెలుపుచు మైసూరు బరోడా ప్రభుత్వములు చేయుచున్న సహాయమును ప్రశంసించిరి. అమరావతి వ్యాయామమండలివారు గావించుచున్న సేవను వివరముగా పేర్కొనిరి. వీరుతమ యుపన్యాసమును ముగించుచు శ్రీనిజాంప్రభుత్వమువారు యీవిషయమున అత్యధిక సహాయము చేయజాలకపోయినా, దేశీయులప్రయత్నములలో ఆటంకములు మాత్రము గలిగించవద్దని ప్రార్థించిరి.

ఇతీర్మానమును గూర్చి శ్రీ మాణిక్యమందుగారు తమయుపన్యాసమున తెలుపుచు "నేడు ప్రపంచమునందలి ప్రతిదేశమును తమయొక్క సైనికబలమును వృద్ధిచేసికొనుచున్నవి. దేశీయుల దేహబలమును అభివృద్ధిగావించుకొనుటకు విశేషకృషి సలుపుచున్నది. సైనికబలము పైననే దేశముయొక్క గౌరవము, ప్రతిష్ఠలు గలవని నేడు ప్రపంచమునందలి అన్నిదేశముల

వారును గ్రహించుచున్నారు. అట్టిచో మనదేశమునందును ప్రజలదేహబలమును పెంపొందించుటకు మనము ప్రయత్నించవలసియున్నది. ఇటలీయందు, జర్మనీయందు, ఇంగ్లాండు మొదలగు ఇతరదేశములందు దేశీయుల దేహబలమును పెంపొందించుటకై నిర్బంధ శిక్షణ నొసగబడుచున్నది. అంతేగాక బాల బాలికలకుగూడ దేహబలము పెంపొందింప నత్యధిక కృషిసలుపబడుచున్నది. మనదేశమునందు అట్టి ప్రయత్నములేవియు గావింపబడుటలేదు. ప్రస్తుతము పాఠశాలలందు నేర్పుచున్న దేహపరిశ్రమ విద్యయొక్క లాభదాయకముగాలేదు. అందుచే దేశీయ వ్యాయామపద్ధతులనుగూడ పాఠశాలలయందు ప్రవేశపెట్టవలయునని" అని నుడివిరి.

శ్రీ అఖాడాల నిబంధనలవలన గలుగుచున్న కష్టనష్టములను వివరించుచు "అఖాడాల నిబంధనలన్నియు ఏకపక్ష స్వభావముగా నిబంధనలు చేసినవారికే దానివలననెట్టి అర్థము తెలియజాలదేమో! జిల్లాలలో ప్రస్తుతము యీవిషయమై జరుగుచున్న వ్యవహారములకు నేమియు తెలియవలసినదిగా ఇట్టి నిబంధనలు, కష్టములు ఏవియును ప్రభుత్వం అంగీకారముతో కొనసాగిన యిందును కొన్ని మనరాష్ట్రమునందే పద్ధతిచేయు ఈనిబంధనలు అన్యాయమైనవి. ఇవి తొలగింపబడుటచే ప్రాణహానికూడ నశించుచున్నవి ఈనిబంధనలవలన కౌలులుగా కొందరు అఖాడాలు ఆటచేయబడినవి. కావున వెంటనే యీనిబంధనలను తొలగించవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నాను" అని నుడివిరి.

అధ్యక్షులు సభికులయభిప్రాయమును తెలుపుకొని అందరును కరతాళధ్వనులద్వారా తమ అంగీకారమును తెలిపిరి. తీర్మానము యేకగ్రీవముగా అంగీకరింపబడెను.

నిర్బంధ ప్రారంభవిద్య

శ్రీ రామచంద్ర నాయకు ఎం.ఏ., ప్యారిస్టరుగారు నిర్బంధ ప్రారంభవిద్యను గూర్చిన దిగువ తీర్మానమును ప్రతిపాదించిరి.

౪ "ప్రాథమికోన్నత నిర్బంధవిద్యబడనికే జనసామాన్యమునందు విద్యాప్రచారము జరుగుట అసాధ్యమని తలంచుచు యీమహాసభవారు బాలురకును బాలికలకును సాధ్యమైనంతత్వరలో నిర్బంధ విద్యనొసంగు కార్యము నాచరణలో పెట్టవలెనని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు"

శ్రీ నాయకుగారు తీర్మానమును వివరించుచు యిట్లుపన్యసించిరి.

ఈతీర్మానమును యీమహాసభ ప్రారంభించినపటినుండి మహాసభయందింతర తీర్మానములవలెనే నిరాకరించియుండిన యంగీకరింపబడకపోయినవి నిజాంప్రభుత్వమువారు నిర్బంధవిద్యను ఆవశ్యకముగా గుర్తించలేదు. ప్రార్థనయీనాటి సౌకర్యములు మనరాష్ట్రమున కొన్నింటిని విషయములలో యభివృద్ధి గావించినది. సిమెంటు పరిశ్రమలు నగరమందంతటను నిర్మింపబడినవి, గొప్పగొప్ప భవనములు ఎన్నియో లెక్కలేనిధనము వ్యయపరచి ప్రభుత్వమువారిచే నిర్మించబడినవి. నిర్మాణకార్యములు, పరిశ్రమలు చేయబడినవి కాని దేశీయుల విజ్ఞానాంధకారమును మాత్రము నివారింపలేదు. అందుచేయవలసినవి యున్నప్పటికి గుర్తించుటలేదు.

ఈతీర్మానము నాచరణలోనికి తెచ్చిన మనము గణనీయులను మానవులుగా నొనర్చుటకై దగు ఎన్ని యేండ్లదనుక రాష్ట్రీయులు మానవమాత్రులని యనిపించుకొనజాలరో అంతవరకు మనము నాగరికదేశములలో మనరాష్ట్రమునకు స్థానమీయజాలము. మనము ఇట్టి యవి యిదే గొప్పసంస్కరణములను కోరుటకు వీలులేదు.

"దేశీయులకు విద్యాప్రదానము చేయుటకు గూర్చి యత్యధికభారమును తాము వహింపవలెను. ప్రభుత్వమువారు నిర్బంధముగా విద్యనేర్పలేమని చెప్పుటయు పాలించుటమాత్రము ప్రజలపై అన్యాయము గావించుటయని మాయభిప్రాయము" అని కొందరనుచున్నారు. ఎవరేని ఏనాటికైనను పరిపాలనమున ప్రభుత్వమువారితో ఏమా అధికారపక్షముల కష్టములు తెలిసికొనుటకు అతిశయమింకొక విధముగలదు, విద్యావిహీనులగు ప్రజలు, వివేకములేని మూర్ఖులకు

విద్యాశాఖయే లేని పాయెగా

జాగీర్లు, సంస్థానముల విద్యాశాఖలు ప్రభుత్వ శాఖముగా వలెను

ప్రజలు తెలిసీ తెలియక యొవర్తైనఁ క్షైమముల కు శిక్షవిధించుటెట్టిధర్మము? వైవాహిక తెలియుటలేదు ఏడుసంవత్సరములకు లోబడినట్టియున్నగల బాల, బాలికలను శిక్షించుటకు వీలు లేదని న్యాయశాస్త్రమునందుగలదు ఏల? వారు నేరమునన ఏమియో, న్యాయశాస్త్రమును దీ యొవస్తువు పేరో యెఱుఁగజాలరు కనుకనే వారికట్టి సౌకర్యము గలుగఁజేయబడియున్నది విద్యావిహీనులగు ప్రజలు గూడయట్టిదరగతిలోని కే చేరుదురు అట్టివారిని శిక్షించుటకు ప్రభుత్వమువారు పూనుకొనుట అధర్మమే కాక అన్యాయముకూడ నగును కావున వారికి విద్యాబుద్ధులుగరిపి వారికి తెలియని యేది పెద్దయేదియో నేరమునన యేమియో న్యాయశాస్త్రమునన యేమియో నయమునవో భయమునవో నిర్బంధమునవో, స్వాతంత్ర్యమునవో నేర్పుట వారినిధి కావున ప్రభుత్వమువారట్టి శాసనమును వెంటనే గావించుట తప్పనిసరియైనది

మహాఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువుగారు తమ ప్రజల శ్రేయమును కూర్చి యెల్లప్పుడు చింతించెదరు తమ రజతోత్సవము సందర్భమున యొటిదుర్భ్యమును గావింపకయే అవ్యయములతో నొక బాలుర వైద్యశాలను నెలకొల్పవలయునని యాదేశమొసగినారు ఈ ఆదేశమును నెరవేర్చుట రాజభక్తులగు నిజాం రాష్ట్రీయులవిధియైయున్నది

ఇంగ్లాండునందు ఈశాసనము శతాబ్దముల పూర్వము గావింపబడినది అపుడు అచటకు ఇట్టి అక్షరాంతరములే కల్పింపబడినవి కాని నేడిపుడు దీనిలాభములనుపొంది విద్యావిహీనుడను వ్యక్తి యొకడు లేకుండ చేసినారు- వారెన్నియో మహోన్నత అభివృద్ధిగాంచినారు- అట్లే మనము ను అభివృద్ధిని పొందవలయునని మనము కోరవలయును ఈశాసనమును వెంటనే గావింపవలయునని ప్రభుత్వమువారిని సవినయముగా ఒకవంతు ప్రార్థించవలయును

శ్రీ రామచంద్ర నాయకుగారి ప్రతిపాదనను బలపరచుచు మౌల్వీ అక్బరు అలీఖాన్ గారు రాష్ట్రమునందంతటను ఉచిత నిర్బంధ ప్రారంభ విద్యాప్రదాన శాసనము అమలులోనికి తేవలసిన ఆవశ్యకత నిరూపించిరి "నిర్బంధవిద్యాప్రదాన శాసనమునకు వ్యతిరేకులుగా నున్నవారు మనరాష్ట్రముకంటె యెన్నియోరెట్లు అభివృద్ధి చెందియున్నట్టియు మనకుమార్గదర్శకమైయున్నట్టియు బ్రిటిష్ ఇండియాయందే యీ శాసనము లేనప్పుడు మనకేమంత యావశ్యకమని అనుచున్నారు కాని యీశాసన మవసరమా? అనవసరమా? లాభదాయకమా? నష్టదాయకమా? అని ఆలోచించుటలేదు. బ్రిటిష్ ఇండియాయందు శాసింపబడియుండిన యన్నిశాసనములు మనరాష్ట్రమునందుండవలెనన నవసరములేదు బ్రిటిష్ ఇండియాయందు లేనంతమాత్రమున, మనరాష్ట్రాభివృద్ధికావశ్యకము లైనట్టివి గా

పయోజనవిద్య

శ్రీయుత శ్రీనివాసరావుశర్మ శాస్త్రుల గారు దిగువ తీర్మానమును ప్రవేశపెట్టిరి

౬. 'విద్యావిహీనతను రూపుమాపుటకై నిర్బంధవిద్యా ప్రదానముతోబాటు పయోజనవిద్యయొక్క యావశ్యకత యెంతేనిగలదు ఈ యుద్దేశ్యము నెరవేరుటకై యితర రాష్ట్రములందువలెనే రాత్రిపాఠశాలలను స్థాపించవలయునని ప్రజలనుకోరుచు ప్రజాసాహాయ్యముతో పదిసంవత్సరములలోగా సంపూర్ణముగునట్టి ప్రణాళికను సిద్ధపరచవలయునని ప్రభుత్వమువారిని యీమహాసభవారు ప్రార్థించుచున్నారు "

శ్రీ శ్రీనివాసరావుశర్మగారు ఉపన్యసించుచు నిజాం రాష్ట్రమునందు విద్యావంతులసంఖ్య ప్రతిశతి ౫ మాత్రమే గలదనియు ఇంతకుపూర్వము విద్యావంతులసంఖ్య అభివృద్ధి చెందించుటకుగాను మహాసభవారు నిర్బంధప్రాథమిక విద్యాప్రదానశాసనము గావించుటకు తీర్మానించిరనియు దీనితో బాల బాలికలయందు విద్యాభివృద్ధి జరుగును కాని పయోజనులయందు విద్యావిహీనత తొలగజాలదు కావున వారివిద్యాప్రచారమునకు కృషిసలుప వలసియున్నదనియు వారికివిద్యనొసగవలెననిన వారివృత్తికృత్యములకు ఆటంకములు కలుగకుండునట్లు రాత్రిపాఠశాలలు స్థాపింప బడవలయుననియు ఖాస్గి పాఠశాలలనుగూర్చిన గష్తినిరద్దుపరచిననేగాని యిట్టిపాఠశాలలను నెలకొల్ప వీలుపడదనియు నుడివిరి

తీర్మానము నామోదించుచు శ్రీవ రెంగ్ర సక్సేనా గారును, హరిశ్చంద్ర హేడా గారును, వసంతరావు గారును ఉపన్యసించిరి

తీర్మాన మేకగ్రీవముగా అంగీకరింపబడెను అంతలో ౫ గంటలకు నాటిసమావేశము ముగిసినది

రెండవరోజు

హైదరాబాదు నవంబరు ౨౧

నేడు సాయంత్రము ౨-౪౫ గంటలకు శ్రీ శివానందరావు వైద్య ఏం ఏ., ఎల్ ఎల్ బి గారి యాజమాన్యమున నిజాంరాష్ట్ర ప్రజాపక్ష విద్యామహాసభ మూడవ సమావేశమయ్యెను సమావేశ ప్రారంభమున ప్రార్థన గావింపబడెను

జాగీర్లవిద్య

శ్రీ బీకాజీపాటిల్ గారు జాగీర్దారుల సంస్థానముల పాయగాల ఇలాకాల విద్యావిషయములగూర్చి తీర్మానము నుపపాదించిరి తీర్మానమిట్లుగలదు —

౭ "జాగీరు సంస్థానముల యిలాకాలలో విద్యాప్రచారముయొక్క నిర్వహణ నైజాంప్రభుత్వ విద్యాశాఖవారి యాధీనమునందుండవలయునని యీమహాసభవారు తీర్మానించుచున్నారు "

పాటిలుగారుపన్యసించుచు నిజాంరాష్ట్రమునందు ఖాల్సా, మరియు జాగీరు, సంస్థానములు మొదలగు రెండు భాగములుగలవనియు ఖాల్సా ప్రాంతమందే విద్యాప్రచారము వెనుకబడియున్నదని స్పష్టపడుచుండగా జాగీరుసంస్థానములందు విద్యాప్రచారము యేమాత్రమును లేదనియే చెప్పవచ్చునని యు నిజాంరాష్ట్రమునందు విద్యావంతులసంఖ్య యభివృద్ధిగాకుండుటకు ఇదియొక ముఖ్యకారణమనియు దీనిని ప్రభుత్వమువారు గ్రహించియే ౧౩౪౦ ఫసలీలో హోం సెక్రెటరీగారు జాగీర్దారుల సంఘమువారికొకమురాసిలా వ్రాసిరనియు అందు జాగీరులందు విద్యాప్రదానము జరుపబడుటలేదు కావున విద్యాశాఖను ప్రభుత్వమువారియాధీనమునొనర్పవలసినదని వ్రాసిరనియు అందుపై జాగీర్దారు సంఘమువారు నిజాంరాష్ట్రమునందు విద్యావంతుల సంఖ్య యభివృద్ధిగాకుండుటకు జాగీరుప్రజల విద్యావిహీనత కారణము గాదనియు, ప్రభుత్వవిద్యాశాఖయందె యేమిలోపములున్నవనియు తెలుపుచు ప్రభుత్వముసూచనను తీవ్రముగా ఖండించిరనియు తెలిపిరి. పాటిలుగారు జాగీరు విద్యావిషయమున ఖిన్నముగానుండుటకు జాగీరులలో విద్యాప్రచారమెట్టులున్నది తెలుపుటకు తమ జాగీరునందలి విద్యాపరిస్థితిని ఉదహరించిరి. జాగీర్దారులు, సంస్థానాధిపతులు, పాయెగా ఉమరాలు తమప్రజల విద్యకై యేమాత్రము శ్రద్ధ గైకొనరనియు పాయెగా ఉమ్రావులయిన ఖుర్షీదు జాహ బహద్దురుగారి జాగీరునందు ౭౦౦ గ్రామములు, యిదివరకే టెలిపించిన గ్రామములు గలవనియు, అందు ౩౫ పాఠశాలలుమాత్రమే గలవనియు, ఈపాయెగాయందు ప్రజల విద్యకై కొన్ని వేలుమాత్రమే వ్యయపరుపబడుచున్నవనియు పాఠశాలలయందు నియమింపబడెడి ఉపాధ్యాయులకు నెలకు ౫రూపాయలుమాత్రము యొసగబడుచున్నవనియు, యిట్టి స్వల్పవృత్తిని పొందెడి యుపాధ్యాయులు బాలుర విద్యాభివృద్ధికెంతవరకు తోడ్పడజాలెదరో స్పష్టమేననియు, బస్వాకళ్యాణ్ పాయెగాయందు విద్యాశాఖయే లేదనియు, సుమారు ౧౧ లక్షలుమాత్రము ప్రతిసంవత్సరము వ్యయపరుపబడుచున్నదనియు ఇదివరకైనను తమజాగీరులందలి ప్రజలయందు వసూలుచేసెడి లోకల్ఫండుమనందే వ్యయపరచెదరనియు, ఈయిలాకా జనాభా ౩ లక్షలుండగా యింతకొద్దిద్రవ్యము వ్యయపరచుచుండుటవలన ప్రబల కష్టములు గలుగజాలనో యూహింపవలసియుండుననియు మహారాజా బహద్దరుగారి యిలాకాయందు మాత్రము కొంత విద్యాప్రచారము గావింపబడుచున్నదనియు శ్రీ సుందేశరావుగారు యీవిషయమున ప్రత్యేకశ్రద్ధ గైకొనుచున్నారనియు తెలిపిరి

పాటిలుగారు తమ యుపన్యాసమును ముగించుచు రాష్ట్రమునందంతటను ఒకటిరెండుమూడవభాగమును జాగీరు యిలాకా ప్రజలకు నిజాం ప్రభుత్వముచారిపక్షమున విద్యాసౌకర్యములను సమకూర్చుటకు విద్యాశాఖను తమ యధీనమునందు గైకొనవలయుననియు, లేకున్న విద్యావంతులసంఖ్య అభివృద్ధినొందజాలదనియు అందుచే యీతీర్మానము వంగీకరింపవలసిన అవసరముధికముగా గాలదనియునుడివిరి తీర్మానమును పండిత రామారావుగారు పోపాల్కరు గారు బలపరిచిరి

తీర్మాన మేకగ్రీవముగా అంగీకరింపబడెను

ఆంధ్ర బాలికా పాఠశాల

[గౌలిగూడ, హైదరాబాదు దక్కన్]

నాటక ప్రదర్శనము

హైదరాబాదు నగరములోని గౌలిగూడయందు సుమారు అయిదు సంవత్సరములనుండి స్థాపితమై పని చేయుచున్న ఈ పాఠశాల విద్యార్థినులు "కృష్ణలీలలు" అను నాటకమును వినోదముగా ౧౦ వ తేది నవంబరు శనివారము నాడు రాత్రి మనోహరముగా ప్రదర్శించిరి. దేవకీవసుదేవుల వివాహము, కంసుని క్రూరత్వము, దేవకీవసుదేవుల కారాగారనివాసము, కృష్ణజననము, యశోదయింట శ్రీకృష్ణుని బాల్యవిహారము, కంసవధ, మున్నగువిషయములను బాలికలు పురుష పాత్రములను, స్త్రీపాత్రములను తామే ధరించి చక్కగా నటించిరి.

రాత్రి 8 గంటలవేళ ప్రదర్శనమారంభమై ౧౧ వేళ పూర్తియైనది. శ్రీ శ్రీ గోలకొండ సంస్థానాధీశులును, శ్రీయుత వెంకటరామిరెడ్డి బి ఏ ఎల్ ఎల్ బి గారు [ఆత్మకూరు సంస్థాన కార్యనిర్వాహకులు] శ్రీయుత వెంకటస్వామి హైకోర్టువకీలుగారు శ్రీయుత శ్రీపతి రంగయ్యగారు (సంగాయవర్తకులు) శ్రీయుత కేశవసత్యయ్యగారు [విఖ్యాత వర్తకశ్రేష్ఠులు] మాడపాటి హనుమంతరావుగారు అధ్యక్షింపబడి ప్రదర్శనమునమూలాగ్రము ఆనందించిరి. బాలికలతల్లులు, బంధువులు, ఆనేకులు వచ్చియుండిరి.

పాత్రముల ధరించిన బాలికలు చిన్నవయస్సువారయ్యు, భాష, అభినయము, మొదలగు నాటకనియమములన్నియు బాగుగనే నడుపబడినవి. ఈ పాఠశాలబాలిక లిట్టిప్రదర్శనము చేయుటకిదే మొదటు, ఒకమాసము పదునేనుదినములలో చేయబడిన ప్రయత్నమని తెలిసినది ఎట్లన్నను ౧౯౨౫ వ నాటికి బాలికలున్న ఈ పాఠశాలయొక్క ఒకమూమాన ప్రదర్శ...

...ను బలపరచుచు కీర్తిశేషుని సుగుణములనుగ్గడించిరి. బహాదర్ యారుజంగుగారుపన్యసించుచు నాయకుగారికిని తనకును పురపాలకసంఘపు ఎన్నికలలో తీవ్రమైనపోటీ సంభవించియుండెననియు, కాని ఆ ఎన్నికలు ముగిసినతర్వాత తాను నాయకుగారివద్దకు ఒకనాడుపోగా వారు ఆ పోటీ లేశమాత్రమైనను తనమనస్సులో నుంచుకొనక మిత్రభావముతో సంభాషించిరనియు, ప్రజాకార్యములలో తనకు ఆనేకులకు ఇట్టిసమనము ఉండదనియు కనుక ఇది నాయకుగారిలో నొకగొప్పవిశేషమనియు చెప్పిరి కృష్ణస్వామి ముదిరాజుగారుపన్యసించుచు నాయకుగారి తాతగారు మహారాష్ట్రదేశము నుండి వచ్చి నర్సింహపల్లి సంస్థానములో దివానుగనుండి జాగీరు సంపాదించిరనియు నాయకుగారు వనపర్తి సంస్థానములోనే జన్మించిరనియు చెప్పిరి. మహబూబ్నగరుగారుపన్యసించిన తర్వాత రాజాబహదర్ వెంకటరామారెడ్డిగారు ఉపన్యసించుచు బహద్దర్ యార్ జంగుగారు చెప్పిన నాయకుగారి స్వభావగుణమును హైదరాబాదునగరమున కొత్వాలుగానున్న తమకును నాయకుగారికినిగల సంబంధమునుండి ఉదాహరణమిచ్చిరి. న్యాయమునకుకట్టుబడియుండిన నేత కార్యములకు అధికారి యొక్కతామాటు ఆటంకము కలిగించరాదని వచ్చినను న్యాయమునే తమకును నాయకుగారికినిగల మైత్రికి సీలాటిభంగము కలుగలేదని చెప్పిరి.

కాశీనాథరావు వైద్య, బి ఏ ఎల్ ఎల్ బి గారు సభకు రాజాలనివారలనుండివచ్చిన కేబిల్లను సందేశములను చదివిరి. మహామ్మదీయులు కోరకు నాయకునుగారిని గూర్చిన పద్యములను చదివిరి. ఒక మాన్యుడీయు ఒకఆంధ్రుడును పద్యములు చదివిన తర్వాత బూర్గుల రామకృష్ణారావుగారు ప్రతిపాదించబడిన తీర్మానమును ... నాయకుగారి కుటుంబమువారికి పంపుటకు సభాధ్యక్షునకు అధికారమిచ్చు తీర్మానము ప్రతిపాదించిరి. తీర్మానములను ఆమోదించిన పిమ్మట సభ ముగిసెను.

అ సంవత్సరము దీపావళిపండుగ సందర్భమున ఈ పాఠశాలబాలికలు కొందరు తమ్మునకుగల పాధ్యాయిని, శ్రీమతి మంగతాయమ్మగారితోబాటు ఆయుక్తమునుండి ప్రదర్శింపబడిన "ప్రహ్లాదనాటకము" మహారాజు ద్వారాగా కూడ దర్శించిరి. ఆట్టిప్రదర్శనమొకటి తమపాఠశాలాపక్షమునగూడ చేయవలయునను సదుద్దేశముతో ప్రోత్సహింపబడినందున ప్రధానోపాధ్యాయినిగారు తీరికసమయమున వారికి నేర్పి ఈప్రదర్శనము చేయించిరట

ఈపాఠశాలలో ౧౦౦ మంది బాలికలుండిరి. నలుగురుపాధ్యాయినులున్నారు. ఆయిదవతరగతి పూర్తియగువరకు చదువుచెప్పెదరు. ప్రభుత్వమువారినుండి నెలకు రు ౪౨ లు ఇమ్దాదు వచ్చుచున్నది శ్రీ శ్రీ గోలకొండ సంస్థానాధీశులు నెలకు రు ౫ లు అనుగ్రహించుచున్నారు ప్రతిమాసవ్యయములకు కొరతపడిన ద్రవ్యము ఎంతయైనను సరే శ్రీయుత నారాయణస్వామిగారిచ్చుచున్నారు. వీరే ఈపాఠశాలకు తమ స్వంతయింటి నొకదానినిచ్చిరి. దానిలోనే ఇప్పుడు పాఠశాల సాగించబడుచున్నది. వీరి యౌదార్యము చాల ప్రశంసింపదగినది. శ్రీయుత మాధవయ్యగారు పాఠశాలకు ముఖ్యకార్యకర్తలు, వారి శ్రద్ధ, సేవ అపారమని తెలియుచున్నది. ఈ పాధ్యాయినులు తక్కినవారుకూడ బాగుగ పనిచేయుచున్నారు. శ్రీయుతులు శ్రీపతిరంగయ్య, సత్తెయ్యగారు మున్నగువారు కొందరు తోడ్పడుచున్నారు. వీరందరును ముఖ్యముగా శ్రీయుతులు నారాయణస్వామి, మాధవయ్యగారును శ్రీమతి మంగతాయమ్మ [ప్రధానోపాధ్యాయినిగారును] ఎంతయు ప్రశంసింపదగియున్నారు. పరమేశ్వరుడు ఈపాఠశాలను అభివృద్ధిమార్గమున నుంచుగాక!

ఆంధ్రయువతీమండలి సమావేశము

ఆంధ్రయువతీమండలి యాజమాన్యమున ౧౭-౧౧-౩౬ మంగళవారంనాడు శ్రీమతి మాడపాటి మాణిక్యమ్మగారి భవనంలో దీపావళి సమావేశము జరిగినది. శ్రీమతి టి వరలక్ష్మమ్మగారు అధ్యక్షతవహించిరి. అధ్యక్షురాలు తమ తొలిపలుకులలో స్త్రీ జనోన్నతికొరకు మనమింకను విజ్ఞానమును అభివృద్ధిచేసుకొనవలెననియు వచ్చేదీపావళికయినా మనముకూడ మరి కొంత అభివృద్ధినిపొంది, తిరునాన్నూక్కు మైసూరు మొదలైనదేశపు స్త్రీలతో సమానస్థాయిని పొందవలెనని ఆశించుచున్నాననియు పల్కిరి. సీతాకుమారిగారు దీపావళిపండుగనుగురించి ముచ్చటించుచు ఈపండుగ శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారికలవలె తనకుకూడ ఉత్తరధ్రువపు దీర్ఘరాత్రికి సంబంధించియుండవచ్చునని తోచుచున్నదని చెప్పుతూ వైదికనిలయమునందలి హారాంకమంతయు సంగ్రహముగా వివరించిరి. తరువాత శ్రీమతి కలవకుంటి సరస్వతీదేవిగారు వ్యాయామ పాత్రలవలని లాభములనుగురించి ఉపన్యసింపుచూ, ఆరోగ్యలాభముకొరకు అదికి పదుపాయముకొరకు, గ్రామసౌభాగ్యముకొరకుకూడ ఈవ్యాయామపాత్రల నేవిధిగానుపయోగించవలసినదిగా బోధించిరి శ్రీమతి బిట్టకి సుగుణావతీదేవిగారు త్యాగరాజకీర్తనలు పాడి సభ్యురాండ్రను సంతోషపెట్టిరి. తరువాత శ్రీమతి యం. లక్ష్మీనరసమ్మగారు, యశ్యా సుందరమ్మగారుకూడ గానము చేశారు. జయా, వసంతా, అనే బాలికలు మనోహరంగా నాట్యము చేశారు. తరువాత స్వార్థభక్తురాలు అనే ప్రహసనం చేశారు. ఇల్లిందల సరస్వతీదేవిగారికి కృతజ్ఞతలతో సభచాలింపబడ్డది.

స్త్రీల మతసంస్కారము

ఆంధ్రయువతీ మండలి ఉపన్యాసపత్ర

౯-౧౧-౩౬ శనివారమునాడు మలకపేటలో ఆంధ్రయువతీమండలి యాజమాన్యమున ...... సంఘమునకు సంపాదకులగు

శ్రీయుత కొమరాజు హనుమంతరావు పంతులుగారు "స్త్రీల మతసంస్కారము" అను విషయమునుగురించి ఉపన్యసించిరి

"స్వధర్మాన్ని స్త్రీలుపురుషులు కూడ ఎక్కువగా కోరుకుంటారు. ప్రతిజీవికూడ సామాన్యమయిన మతనియమములకులోబడి ఉండడం కష్టం. కొంతమందికి ధర్మనియమములు కారాగృహామువలెతోచును. కొందరు మనుష్యుల్లో పరిమితములకులొంగని శక్తులుకొన్ని ఉంటవి స్వేచ్ఛఅనే పదార్థాన్ని ప్రతిప్రాణి కోరుకుంటుంది. అలాటివారు ఏదో ఒక మహత్తరకార్యసాధనానికి ప్రయత్నించుతారు. మైత్రేయి ఒకసారి యాజ్ఞవల్క్య మహర్షితో అవినాశకరమైన సత్యపదార్థమే నాకు కావాలిఅని కోరింది. కనక ఈమహాశక్తులు స్త్రీపురుషుల్లో సమంగానే ఉంటాయి. అన్నిప్రాణులు జీవితంగడుపుతవికాని మనుష్యజీవనంలో ప్రత్యేకంగా ఉత్కృష్టస్వభావానికి అవకాశంఉంది. స్త్రీలుకూడ ఆ అవకాశాన్నిగుర్తించి స్వధర్మాన్ని నిర్వహించాలి. స్వధర్మంఅనగా ఆత్మబుద్ధినినను ఒకమాస్తరు బోధించుచున్నప్పుడు ఏకోవ్యతిరేకం ఏశ్లోకంలోనో ఉన్నదని పరధర్మాన్ని అనుసరించినట్లైతే వినాశనమే సంభవిస్తుంది," అని వారు చెప్పిరి. కార్యదర్శిని కృతజ్ఞతతో సభచాలింపబడినది

సూబేదార్లకు తాలూక్దార్లకు క్రొత్త అధికారములు

ప్రధానామాత్యులవారి ఆజ్ఞప్రకారము భూమ్యాదాయశాఖలో పని ఇప్పటికంటె బాగుగ జరుగుటకై ఈదిగువ ప్రకారము సూబేదార్లకును, తాలూక్దారులకును క్రొత్త అధికారము లీయబడినవి

౧ వైకాల్యనియమము లేకుండ సేద్యము చేయబడు భూములను సంపాదించు సందర్భమందు, "ఇఖ్రాజ్" (భూమిని కోసివేయుటకు) మంజూరుచేయు అధికారము తాలూక్దారులకీయబడినది

౧ నిబంధనల ప్రకారము ఉన్నతోద్యోగులు కాని (నజ్. గజెటెడ్) వారలు చనిపోయినను భార్యలకు లేక ఇతరపోష్యులకువారలకు యావేతనములను మంజూరుచేయు అధికారము సూబేదార్లకును నాజిములకును ఇవ్వబడిన కాని మంజూరుఇచ్చుటకుముందు సదరుమహతి పదాధికారివారి ఉండవలెను

౨ (నగదుమాఫు) ప్రత్యుపాపకముగాభూమి వేతనముగ ఇవ్వబోట అవసరమని తోచిన క్రొత్తవీరుదల (పాలమునకు పొందుచున్న) నియమించుఅధికారము సూబేదారుల కీయబడినది

౬ జాగీరుదార్లు తెచ్చు వివాదముల పరిశీలించుహక్కు సూబేదారుకీయబడినది కాని ఆ అధికారమా ఎంతవరకు ఎంతవిరాసతుపరకు గలదో అంతవరకేనే చెల్లును

౭ భూములను ఒలోకా ఇనాముగా (చాకలి, మాదిగ మొదలగువారికిచ్చునట్టిది) మాఫ్సు అధికారము సూబేదార్లకీయబడినది

3, దస్తుబందు కార్యము ఇతరాధికారులంగీకరింపబడినను రద్దుచేయుఅధికారము సూబేదారులకీయబడినది. కాని సూబేదారుగారు ఆయమునకు సంతృప్తికరముకానిచో ప్రభుత్వముద్ద ముఖాంతరము పంపవలయును

౪ అభివృద్ధికార్య (తలసరిపన్నువారికి భూమియిచ్చునది) నిబంధనలకువిరుద్ధముగా క్రిందిశాఖాధికారులకు ఇవ్వబడిన పట్టాల (రద్దుచే)యు అధికారము సూబేదారుల కీయబడినది

౫ మండలాధికారుల అధికారములకు చిన్నమార్పులకు అనుజ్ఞనిచ్చుట.

(౫ వ పేజీ తరువాయి)

ప్రాంతమున ఒకప్పుడైన వర్షముకురియక ఉన్నం దున పూర్తిగా మొలకలు లేకయు, లేచిన మొలకలైనను మధ్యావస్థయందుండగా అవర్షముచే రబ్బీమొలకలకు కొంతవరకు ప్రాణాధారమైనది.

పారిశుద్ధ్యము

పాటశ్వ్వమున గల ౧౬ల్పిగము నుండియున్న ఇరవాడ్జిగ్ గల్ సింగుగారి శ్రద్ధవలన పూర్వము కన్న ఎనిమిది రోజుల నుంచి బాగుగ సేయున్నది గ్రామజనులు వాడుకొనిన జలము బయటకు పోవు మార్గము (కాల్వ) లు కట్టబడి లేకయుండుటచే మురుగుడు కాల్వ లత్యధికము గానున్నవి పెంటగుంటలు తీయుటకై అధికారులు ఆజ్ఞనొసగియున్నను గ్రామాధికారులు శ్రద్ధతీసికొనకుండుటెంతో దురూహ్యము

రైల్వేబస్సులు

నైజాం రైల్వే బస్సులు నడచుట ప్రారంభమై సుమారు రెండు నెలలు గడచెను కాని ఇంతవరకు సరియైన నిర్ణీత వేళకు ఒకరోజయినరాక ప్రతిరోజు సుమారు రెండుగంటల యాలస్యమగుచున్నది మరియు ౯౦ మైళ్ల పోవువను రానుపోను ఒకే బస్సునడచుటవలన వసతిసరిపడక ప్రతిరోజు జనసమ్మర్దముచే అతిశ్రమయగుచున్నది ఇదియునుగాక ఈరోడ్డునకు బస్సులు నిలుచు స్థలములు సరియైనపద్ధతిలేక అయోమయముగానున్నవని సోదాహరణముగా పైయధికారులకు మనవిపత్రమంపియున్నను ఇంతవరకు శ్రద్ధతీసికొనకయు ప్రత్యుత్తరమైన నొసగకపోవుటెలకో తెలియదు.

బీదలకు వైద్యశాలలేదు

ఈయూర నొక మిషన్ ఛర్చియు మిషన్ దవాఖానాయును గలదు చందాయివ్వనిది బీదరోగులపై దవాఖానానుండి మందులనుపొందుట అతికష్టము ఇంతపెద్దయూరిలో లోకల్ ఫండు ముల్కీ దవాఖానా లేకయుండుటచే బీదజనులకు కష్టముగా నున్నది ఈయూరునకు సమీపమునసే నిజాంపేట యనునొక జాగీరు గలదు అయూరు పెద్దదికాకపోయినను. జాగీరుదారుగారు బీదజనుల సౌకర్యమునకై యొకముల్కీ దవాఖానకనుజ్ఞ నొసగియున్నారు. ఒకవత్సరమునుండి పనిజరుగుచున్నది.

మరట్వాడా వార్తలు

అతివృష్టిచే నష్టము

నాందేడు, ౫ ౧౧—

ఈజిల్లాలోని ఖైర్నాతాలూకా గ్రామములోను తదితర గ్రామములలోను ఈనెలలో రెండురోజులు వరుసగా ప్రచండమైన వర్షములు కురిసినందున దీనిచే గ్రామప్రజలు పై

సుత్తెరాళ్లపన్ను

ఈయూరా అన్ని యూరులకన్న మరియొక విశేషము. ఈపదివత్సరములనుండిగలదు. సుత్తెరాళ్లు (ఒడ్డెవారు కొట్టినవాళ్లు) కు పన్ను నిమిత్తం హ. రాజా మొక్రయ చేసినారు. ప్రతిసంవత్సరం హ. రాజా ఆగును. సుత్తెరాళ్లు ఊరిలోపలకు తీసుకవచ్చినతోడనే గుత్తేదారులువచ్చి నూటికి ౦-౮-౦ వంతున పన్ను వసూలుచేసుకొందురు

బీదల కన్నదానము

ఇటు ఆశ్వీయుజకృష్ణ ౭ నుండి ౧౩ వరకు సప్తాహము గావింపబడినది ఈవ్యయపర్చినగ్రజము ఇద్దరిసాహుకారులవద్ద ధర్మఖర్చు తీసినదియుండెను. అధర్మఖర్చును ఒహస్క్రద్ధతో వ్యయపరచుచు ప్రతిరోజు కవర్ణమువారలకు భోజనమిడుచు ప్రతిరోజు బీదలెందరెందరొచ్చినను లేదనక యన్నదానమొనర్చిరి.

యు తెలియుచున్నది?

సరియగు పారిశుద్ధ్యసౌకర్యములులేవు

హాటం వార్తలు

ఈతాలూకా గ్రామము సర్ఫెఖాసువారియాజమాన్యమున దివాని యిలాకాలో పర్భనిజిల్లాయందుగలదు ఇక్కడి పారిశుద్ధ్యము ఏమాత్రము బాగుగాలేదు. సరియగు రోడ్డుఒకటియులేదు. వర్షాకాలములో శ్రేష్ఠులకు చాబంది చెప్పవీలులేదు, పల్లెటూళ్లనుండి తాలూకా ప్రధానస్థానమగు ఈగ్రామమునకు వచ్చు రైతులుచాలా ఇబ్బందులపాలు కావలసివచ్చుచున్నది

వేసవికాలములో ఈగ్రామములో నీటికికూడా చాలాఇబ్బందులు కలుగుచుండును. లోకల్బోర్డువారు వసూలుచేసిన డబ్బులో ప్రజాహితకార్యములకు వెచ్చించుటకు చాలా మొత్తము సంఖ్యధనము కలదు. ప్రతిసంవత్సరము బావుల పునరుద్ధరించుటకు ప్రభుత్వమువారిని విన్నవించుకొనుటయు దానిపై ప్రభుత్వమువారు శ్రద్ధ తీసికొని బరావర్దు అనుమతించువరకు వర్షాకాలమారంభించి నీరువచ్చును. ప్రతిసంవత్సరము ఈవిధముగనే గడుపుచున్నారు

రైతులు తమవ్యవసాయపు పనులలో చేరియున్నారు. పైరులు బాగుగానున్నవి. పర్భనీకు యితరతాలూకాలకు వలెనే ఈతాలూకా న్యాయాధికారికికూడా తక్కువలో తక్కువ రు ౧౦౦౦ల దివాని అభియోగముల విచారణకు హక్కునొసలయునని ప్రజలుకోరుచున్నారు

కాని. ప్రయాణికుల కేకవిధమైన సౌకర్యములులేవు. పండగలలో ప్రయాణము మరెంతకష్టమో వేరుగ వ్రాయనవసరములేదు.

సర్కారిబంగ్లాలకు సమీపములోమాత్రము ఇతరస్థలములకంటె ఎక్కువవెలుతురుగానిచ్చు దీపములుండును.

వర్షముచే ఉస్మానాబాదు రైతులకానంద

ఉస్మానాబాదు ౫ ౧౧—

ఇచట ౩ ౭ తారీఖునుండి ప్రతిరోజు వర్షము కురియుచు చేయున్నది. ఎండుటకు సిద్ధముగానున్న పైరులకు ఆధారముకలిగినది, కలుగనునకా మునంత కలవృకలుగదని తెలియుచున్నది. ప్రజలు సంతోషముగా యున్నారు. ఈవర్షముచే మరిరి కాల్వలు పరిశుభ్రమగుటచే కొంతవారి శుద్ధ్యముకూడా కలిగెనని తెలియుచున్నారు.

కాల్వలలో ప్రజలు చాలావరకు అపారిశుద్ధ్యము పనులుచేయుచు, దానినుండే త్రాగుటకు నీరువాడుచుందురు.

బస్సులుండువద్ద నిలువనీడలేదు

రైలుస్టేషనువరకు సర్కారుబస్సులు వెళ్లుటలేదు. బస్సుస్టాండ్ వద్ద ప్రయాణికులు నిలుచుటకు తగినఏర్పాట్లుకూడాలేవు. ఎల్లప్పుడు పసిపిల్లలతో నిలువనీడలేక ఉండు స్త్రీలకు మరింతకష్టముగానున్నది. దినమంతయు బస్సులునడచుచునేయుండును స్టాండ్ వద్ద ఎక్కువసంఖ్య ప్రయాణీకులుందురు. బస్సువరకురాతలచు ఘోషా స్త్రీలకు తగుసవారిలేదు.

మోటర్లలో, మిఠాయిమొదలగు దుకాణముచాలా అసహ్యముగా నుండును. ఆరోగ్యకరములగు తినుబండారముల మిక్కిలిగా అమ్ముచుందురు

దీపాలసౌకర్యము బాగులేదు

దీపముల వెలుతురుగురించి చాలాఫిర్యాదులుగలవు. ప్రస్తుతముగల దీపములుగాక పెట్రోమాక్సు లైట్లకొరకు సంబంధములవారుచున్నారు. సామాన్యముగా వెలిగించుటలో అలస్యము జరుపుటలో తొందర జరుగుచుండును ఈదీపములు నామమాత్రమునకే యున్నవి.

ప్రభుత్వముతో పోటీచేయు ఖిలాఫత్ న్యాయస్థానము

షోలాపూరి జిల్లామేజిస్ట్రేటు మహారాష్ట్ర కాంగ్రెసు యొక్కయు ఖిలాఫతు యొక్కయు కర్షక సమితుల కార్యదర్శులకు పంపిన ఒక ఆజ్ఞ యిట్లున్నది: “కర్షకసమితి మధ్యవర్తిపరిష్కార న్యాయస్థానములు అను పేరుతో నిప్పు కాంగ్రెసువిరుద్ధములైన సంఘములు ప్రజలలో చేరినవారలకు అక్రమములైన నోటీసులు జారీచేయుచు, న్యాయ వాదములు చేయుచున్నట్లును అన్యాయముగ వారి స్వత్వములను తమ విచారణముల కు పరిష్కరించుకొనుటకై నిర్బంధించుటకై ప్రయత్నము చేయబడు చున్నదని చెప్పుచున్నట్లును పోలీసులు తెల్పుటచే నాకు తెలియవచ్చినది గనుక, వారును ప్రజలలో చేరిన అందరును, కర్షకసమితులలో చేరినవారలైనను కొందరును, ఇందు మూలమున జాబితా శిక్షాస్మృతి ౧౮౮ ప్రకారము, అటువంటి న్యాయస్థానములను జరుపరాదనియు, లేక ఆ న్యాయస్థానములకు పోవలసి వచ్చెను పోరాదని యును ఆజ్ఞాపించబడుచున్నారు” ఈ ఆజ్ఞ రెండు నెలలు అమలులో నుండగలదు

దేవదాసుగాంధిగారి అభిప్రాయము

ఢిల్లీ నవంబరు ౧౮ —

హీరాలాలు గాంధిగారు తిరిగి హిందూమతములో చేరుటను గూర్చి దేవదాసు గాంధిగారు తమ అభిప్రాయమును యీరీతిగ దెలిపిరి —

“ఈ కార్యము హిందువులకును మహమ్మదీయులకును గూడ చాల ఆనందదాయకముగ నుండగలదు గొప్పచిక్కు తొలగినట్లయినది. మహమ్మదీయులలో సత్యముగా నాలోచించు పలువురు యీ వార్తవిని గొప్పబరువు తొలగినట్లు సంతోషించెదరని, నా అనుభవము బట్టి చెప్పగలను” (యు ప్రె)

కరాచి మేయరుకు గౌరవలోపము

కరాచి పురపాలకసంఘమునకు కార్పొరేషను అను పేరును, ఆ కార్పొరేషను అధ్యక్షునికి మేయరు అను హోదాగల పేరును ప్రభుత్వముచే ఒసగబడియున్నవి కాని మొన్న అక్టోబరు ౩౧ వ తేదివాడు తమ పెద్దపదవిహోదావల గొప్పగొప్పవారకు విందు లిచ్చుటకై ప్రభుత్వము వారు జరిపిన దర్బారుకు గొప్పగొప్ప అధికారులు తదితరులును వచ్చియుండిరి కాని కరాచిమేయరుకు అక్కడ ఇచ్చిన ఆసనము వారి గౌరవమునకును పదవిహోదాకును తగినదిగా లేదని ఆ మేయరుగారు చింతించిరట — అని డిప్యూటీమేయరు అగు హీరాలాలుగారు ఒక పత్రముద్వారా ఆ పురపాలక సంఘసభ్యులకు తెలియబరచుచున్నారు మేయరుపదవి గౌరవమైనదనియు, కొట్టి దానియందుండు అధికారిపౌరుల న్యాయమును కొట్టి ఆతనికి సంపూర్ణగౌరవము జరుగవలెననియు ప్రభుత్వవారి దృష్టికి ఈ లోపము తేవలెననియు — అపత్రమందున్నది.

ఆర్థికదుస్థితిచే నేరములు
మధ్యరాష్ట్రి ప్రభుత్వనివేదిక

గత సంవత్సరమునందు మధ్యరాష్ట్రపు పోలీసు శాఖ పరిపాలనను గురించిన నివేదికపై ప్రభుత్వము వారు తమ అభిప్రాయము నిచ్చుచు మధ్యనిష్ఠాకరి “ఆర్థికదుస్థితి విడువకుండ పట్టుకొని బాధించుటచే, గతసంవత్సరము నేరములు హెచ్చెను. పూర్వసంవత్సర నివేదిక సంఖ్యయాగు [illegible] నుండి ౬౩౫౮౨ కు పెరిగినవి. [illegible] సంవత్సరమునందు రాజకీయములందు శాంతియుండెను. అప్పుడప్పుడు మతసంఘర్షణలు [illegible] కాని గొప్ప అల్లరులేవియు [illegible] మతవాదములు అధికములైనను [illegible] కాని ఒక్కదానికలనను గాదితి [illegible]

తిరువాన్కూరు దేవాలయములలో హరిజనులకు గూడ ప్రవేశము

మహారాజుగారి జన్మదినవరము

తిరువాన్కూరు మహారాజావారు తమ ౨౫వ జన్మదినోత్సవ సందర్భమున సంస్థానమందలి దేవాలయములన్నిటికి వర్ణవిభేదములులేక హిందూమతస్థులందరికిని ప్రవేశవాక్కొసంగుచు, "హిందూమతతత్త్వమును గ్రహించి. సహనము మతసిద్ధాంతములందు ఉన్నతమైనదని నమ్మి, కాలానుగుణ్యముగ మార్పులువచ్చినవని తెలిసికొని, కేవలము పుట్టుకవలనగాని హిందూమతమొసగు ఆదరమును, సౌఖ్యమునునిరాకరించుట భావ్యముకాదని గుర్తించి, ఇంకముందు సంస్థానములందలి దేవాలయములోనికి ప్రవేశించుటకుగాని, ప్రార్థనలుజరుపుటకుగాని, పూజలుచేయుటకుగాని అందరకు ఎట్టివిచక్షణలేక స్వాతంత్ర్యము ఉండవలెనని నేనుశాసించుచున్నాను" అని ప్రకటించిరి

ఇట్టిసంస్కరణ రామానుజకాలమునుండి నేటివరకు జరిగియుండలేదు సంస్థానమందలి శ్రోత్రియ హిందూమతస్థులు ఉత్తరువుపట్ల సంతసమును తెల్పిరి. ప్రధానాలయముల అర్చకులు అందరుకూడా ఆమోదించిరి ఈప్రకటనవలన సంస్థానమందలి దేవాలయములన్నింటిలోను ప్రవేశించుటకు అధికారము కలిగియున్నది

వీరిఉత్తరువును అభినందించుచు, అఖిలభారత హరిజనసేవక సంఘఅధ్యక్షులగు బిర్లాగారును, తిరువాన్కూరు పూర్వపు, ప్రస్తుతపు దివాన్ గార్లును, కేరళహరిజన సేవకసంఘాధ్యక్షులగు వి. క. పరమేశ్వరపిళ్లైగారును మహాత్మాగాంధిగారును మహారాజాగారికి తమకృతజ్ఞత తెల్పిరి

తిరువాన్కూరుకు ప్రశంసలు

దాదాపుజాతీయ, మితవాదినాయకులు అందరును అనేకపత్రికలుని తిరువాన్కూరులో సంస్కరణమును ఏకకంఠముగ మెచ్చుకొనినవి.

అఖిలభారత హరిజనసేవక సంఘాధ్యక్షులగు జి. డి. బిర్లాగారు తిరువాన్కూరు మహారాజా గారు ఈవిధముగ దేవాలయములందు హిందువులందరికిని సమానప్రవేశమిచ్చుటయను సంస్కరణము "అస్పృశ్యతాచార నిర్మూలన సమస్యపై భారతదేశమంతటను చాలగొప్పఫలితము కలుగగలదు" అని నమ్ముచున్నారు. శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు "ఈప్రకటనజరిగిన నూరేండ్లలో జరిగినవాటిన్నిటిలోను చారిత్రికముగ అతిముఖ్యమైనదని అతిశయోక్తికానేరదు." అనిరి. సి యఫ్. ఆండ్రూస్గారు వార్ధాగంజినుండి, "నిజముగా అది నాలుగేండ్లక్రింద ఎఱ్ఱవాడజైలులో జరిగినఉపవాసముయొక్క అఖరఫలితము ఉజ్వలమైన ఆదర్శమును సాధ్యమైనంత దూరమువరకు వ్యాపింపచేయుటయే మిగిలియున్నది" అనిరి.

అఖిలభారత హరిజనమహాసభాధ్యక్షులును, పూనాఒడంబడిక యనబడుదానిపై సంతకము చేసినవారలలో నొకరును అగు పి. యన్. రాజభోజగారు, "హరిజనులహక్కులు మొదట ఇంతవరకును అస్పృశ్యతకులు సనాతనతత్వమువలన గొప్పకోటగానుండిన అసంస్థానములో ఒసగబడుట, కొంతకాలీయమగు సంఘటన కాజాలదు, ఆదిరానున్న దానికి గొప్పసూచనగనుండవలెను" అనిరి వల్లభాయిపటేలుగారిట్లు తలచుచున్నారు "ఇంకచాలకాలము పూర్వాచారములనుపట్టుకొని ప్రాకులాడవీలుండదు భారతదేశములో గొప్పసాంఘిక సంస్కరణము తెగినప్రారంభము జరిగినది. మహారాజాగారి ప్రకటన దేశాభివృద్ధికరములగు భావములుగల అన్నిరాజకీయపక్షములకు సంతోషకరము హరిజననాయకులగు రావుబహదరు యం. సి. రాజా గారు తిరువాన్కూరుమహారాజాగారు చేసిన ప్రకటనలో ఇప్పుడు ఆసంస్థానమునదివానుగనున్న సర్. సి. పి. రామస్వామయ్యరుగారి కర్తోరణి స్పష్టముగా వచ్చుచున్నది." ఈప్రకటనచే మహారాజాగారు "పూనాఒడంబడికలోని ముఖ్యభావమును పూర్తిగా నెరవేర్చినవారైరి ఇతరమతములవారు ఎక్కువసౌకర్యములను కలిగించుచు ఆమతములలో కలియుటకుగూడ సిద్ధముగానున్నవేళ కొందఱుప్రజలకందరికిని హిందూమతమునందు గాఢవిశ్వాసమును కలిగించుటయే పూనాఒడంబడికయొక్క ముఖ్యప్రయోజనమైయున్నది. ఏమతమునందును ఎట్టివిశ్వాసమును లేకపోయినను రాజకీయాదిలాభములకొరకు హరిజనులు యితరమతములలో చేరవలెనను ప్రచారముతోగూడిన ఉద్యమముగూడ మహారాజాగారి ప్రకటనవలన అంతరించిపోగలదు.. క్రైస్తవమిషనరీలును, ఇస్లాంమతప్రచారకులునుగూడ హిందూమతమునందుగల అద్భుతావకాశమును దీనివలన సరిగా గుర్తింపగలుగుదురు."

ఇట్లే మితవాదనాయకులును తిరువాన్కూరు మహారాజాగారిప్రకటనను చాలఘనముగ, ఎట్టిలోపమును చూపించకుండ పొగడిరి. కాని గాంధిమహాత్మునియొక్కయు, పండితజవహర్లాలుగారియొక్కయు అభిప్రాయములు లోపముపైపుగూడ దృష్టిప్రసరించున్నవి

గాంధిమహాత్ముడు ఇట్లుచెప్పినాడు: "ఎల్లప్పుడును నాఅభిప్రాయములో ఇట్టిపని హిందూసంస్థానాధిపతియైన వానికి ఎన్నడో నెరవేర్చియుండవలసినవిధి. ఇప్పటికైనను దానిని నెరవేర్చినందుకు తిరువాన్కూరు దర్బారును,వారికి సలహానిచ్చినవారిని అభినందించుచున్నాను.ఈ శుభప్రకటనయందలి ప్రత్యక్షరము, ప్రతిభావము అమలుజరిపి, హరిజనులు స్వాతంత్ర్య ప్రకాశమును, తమసవర్ణసోదరులతో ఐక్యమును సంపాదించితిమని ఎంచునట్లుచేయుట మంచిది మరియు తక్కిన హిందూసంస్థానాధిపతులందరును ఈ దూరమునున్న ప్రాచీన హిందూసంస్థానముయొక్క ఆదర్శము ననుసరింతురుగాక!" పండిత జవహర్లాలు నెహ్రూగారు ఇట్లు చెప్పిరి "నేను దానినిచదివి ఆనందానందకంపలితుడనైతిని దేవాలయప్రవేశ సమస్యాపరిష్కారకార్యము దీనితో చాలవరకు నెరవేరగలదని నాతలంపు ఈప్రవేశమును నిరాకరించుటయును ఒకహక్కును నిరాకరించుటయే. అనగా మనలోకొందరిని హీనులుగను, అధములుగను,ఎంచుట యగుచున్నది. కనుక తత్త్వమువిచారించిన, ఈసమస్య మానసికము. ఈ బటారకముతో లగుటతో, ఈసమస్యయొక్క ఈలక్షణము తగినవిధమున పరిష్కరించ బడగలదు హరిజనసమస్య మూలమంతయు భూమిలేని జనుల ఆర్థికసమస్యయే. కొట్ట నిజమైనపరిష్కారము అంతముగనే ఉండవలెను. అయినను ఈఆర్థిక పరిష్కారమునకు ఈప్రకటనయు దానిచే ఏర్పడు సుముఖతయు తోడ్పడగలవు."

సనాతనుల అభిప్రాయములు

డాక్టరు కురుకోటి శంకరాచార్యులవారు ఈ కార్యముతో చేసి ప్రకటనకు అవ్యాజముగ మహారాజాగారినభినందించిరి. మలబారులో సనాతనులకు నంబూద్రుల యోగక్షేమసభవారును అవ్యాజముగ అభినందించిరి. ఓ మెరిజా గారు అభిప్రాయమిచ్చుచు తిరువాన్కూరు మహారాజావారే తాము ప్రతిష్ఠించియున్న తమవశమందున్న ౨౦౦ దేవాలయములలోనికి హరిజనులను రానిచ్చుటకు మదరాసుప్రభుత్వమువారి మతాదాయశాసనము అడ్డువచ్చుచున్నదనియు, ఆచట్టములోని ౪౦వ సెక్షనుప్రకారము, పరంపరాగతాలయములలో వర్తించుచున్న ఆచారములను మాన్పించుటకును, దేవాలయపు ఆస్తిని వారుకప్రకారముకన్న ఇతరవిధముల వెచ్చించుటకును దేవాలయపు ట్రస్టీలకు అధికారములేదు. అదిఒక్కటే ఇబ్బంది. అసెక్షనును మార్పించవలెను." ఈమాట అర్థమేమి? తిరువాన్కూరుమహారాజాగారి ప్రకటనలో ఏమియు క్షేమముగనుక, చట్టముఅనుకూలమైన తానుకూడ అట్లుచేయగలననియైన ఓ మెరిజా గారి భావముకావలెను. లేదా తిరువాన్కూరు మహారాజాగారు అట్లుచేసినచో, మీకెందుకింత మొండిపట్టుఅని ఎవరైన తనవడుగుదురేమోయను అంతరాత్మ భయముతో తనపై తప్పుతొలగించుకొనుటకై చెప్పినసమర్థనవాక్యమైన ఇదికావలెను.

ప్రతికూలసనాతనులు

హిందూ సెంట్రలుకమిటీ కార్యదర్శి కిషన్దాస్ గిరిధరదాస్ గారికి మహారాజాగారు చేసినది "ఆగమశాస్త్రనియమములకు విరుద్ధముగనున్నది. ఆగమశాస్త్రనియమములను సక్రమముగ పాటించుచున్న దేవాలయములే నిజమైన దేవాలయములు" మహారాజాగారు దేవాలయములకు నిత్యముపోవు అలవాటున్నవారిని సంప్రతించి ఇట్టిపనిచేసిన బాగుండెడిది మహామహోపాధ్యాయ అనంతకృష్ణశాస్త్రిగారికి "కన్నుకూలములతో పాడచేసినట్లైనది. "దేవాలయ ప్రవేశవిచారణ సంఘమువారి సూచనలనుకూడా రాజాగారు పాటించలేదు" అని విచారముకలిగినది. రాజాబహదర్ జి. కృష్ణమాచారియరుగారు గోడమీదపిల్లివాటముగ మొదట మహారాజాగారి "ధైర్యము"ను మెచ్చుకొని, పిమ్మట నిమ్నజాతుల ఉద్ధరణకు ఎవరును ప్రతికూలురుకారనియు, దేవాలయప్రవేశముమతిలో అది నెగవేరదనియు, వారి సమస్యయంతయు ఆర్థికమనియుచెప్పి, ఇప్పుడు తమను బాధించుచింతయంతయు దేవాలయములలోనికి హరిజనప్రవేశానుమతి ఆగమములకు విరుద్ధముగానుండ అదియెట్లు అమలుజరుగవలెనాయనియు,అయితేతిరువాన్కూరులో ఆగమముభిన్నములగుటచే అక్కడ ఈప్రశ్న ఉదయించకున్నను, దక్షిణ హిందూదేశములో దేవాలయములలోనికిహరిజనులకు ప్రవేశమిచ్చుటయుక్తము కాదనియు ఒక దీర్ఘప్రకటనలో తెలిపినారు. ౧౦ నవంబరు సుమువారమువరకు [illegible] తక్కిన ఏసనాతనుల ప్రతికూలాభిప్రాయములును కానరాలేదు.

బాజీకృష్ణారావుగారి

హరిజన దత్తపుత్రుడు

గతశుక్రవారము (దీపావళిరోజు) సికింద్రాబాదు న్యాయవాదియగు సుప్రసిద్ధహరిజన నాయకుడునగు శ్రీయుత బాజీకృష్ణారావు బి ఏ.,బి ఎల్.,గారు నూతన రాష్ట్రమహాసభలను ౧౫ సంll రముల వయసుగల నొకహరిజనయువకుని దత్తపుత్రునిగా గైకొనిరి.

హరిజనసమస్య పరిష్కరించి వారిని వృద్ధికి తేవలయుననిన హరిజనులకు హరిజనేతరులకు వివాహసంబంధములు చేయవలెనని వీరి అభిప్రాయము.

ఖ్రైస్తవ-ముసల్మానుడు

మరల గాంధిపెద్దకుమారుడు హిందువగుట

బొంబాయి, నవంబరు ౧౫ —

అబ్దుల్లాగాంధి మరల హిందూమతమును పుచ్చుకొన్నారు ఆర్యసమాజ మందిరములో శుద్ధి కాండ అంతయుజరిగినది చాలామంది హిందూమతస్థులు హాజరైనారు

మరల మతముపుచ్చుకొనిన తరువాత హీరాలాల్ గాంధి ఈక్రిందివిధ ప్రకటనగావించెను

నేను ఇస్లాముమతమును స్వీకరించుటకు కారణములు లేకపోలేదు ఇస్లాముమతస్థుల నైతిక, సాంఘిక జీవితముల అనుభవములను పొందుటకు నేనామతమును స్వీకరించితిని

నాఅనుభవమువలన హిందూమత సాంప్రదాయములు, వేదములు, ఏఇతర మతసిద్ధాంతములకును తీసిపోవని నేనుగ్రహించితిని ఇకముందు వీరూపకంగా ఇస్లాముమతసేవ చేయరాదని నేనునిర్ణయించుకొంటిని నాబంధుమిత్రులు నీమార్పునకు సంతోషించిరని నేనువారి ఆశీర్వాదముల కోరుచున్నాను

(జనవాణి)

మైసూరుగారి విందేసలహా

గ్వాలియరుకు ఘనమైన హెచ్చరిక

గ్వాలియరు రాజ్యప్రతిష్ఠాపన విషయమున "హితవాద" యిట్లు చెప్పుచున్నది

"మైసూరుగారు గ్వాలియరు చిన్నప్రభువునకు, తనతండ్రిపద్ధతుల ననుసరించిరే, రాజ్యతంత్రమును జరుపుమని సలహానిచ్చిరి కానిమీ అభిప్రాయమేమన కీ॥ శే॥ సింధియాప్రభువు మంత్రివర్గముపై తానేఅధికారమువహించి రాజ్యాంగవిధానమునెల్ల తానే జరుపుకొనుచుండువాడని మాకుతెలిసినది గావున నూతనప్రభువావిధమున తాను తప్పకుండ నడచుకొనకుండుటయే మంచిది

గ్వాలియరు ప్రభుత్వవిధానము బ్రిటిషు ఇండియాప్రభుత్వము ననుసరించు మైసూరు,కొచ్చిన్, పరిపాలనా విధానములు ఏమంతచెప్పతగినవిగాలేవు గ్వాలియరు కామాత్రమూలేదు. (చిన్నప్రభువు తనపట్టాభిషేక సమయమున రైతులఅభివృద్ధికొరకై ౧౦ కోట్ల రూపాయిలు ప్రసాదించుటకంటె ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వము నొసంగినయెడల ఎంతోఘనముగా యుండెడిది.)

ఖండాంతరములందు ౩౨ లక్షలమంది హైందవులు

కొన్ని సంవత్సరములనుండి హిందూదేశపు విస్తరణమును గమనించి, డాక్టరు లంకాసుందరంగారు "త్రివేణి" లోయిట్లు వ్రాయుచున్నారు

ఇప్పుడు ఖండాంతరములందు అనగా, కనడాలోని బ్రిటిషు కొలంబియావద్దనుండి చైనాలోని-హాంగ్ కాంగ్ వరకును ప్పెయినులోని జిబ్రాల్టరుమొదలు దక్షిణమున పసిఫిక్ మహాసముద్రములో ఫిజీద్వీపములవరకును, ప్రతిఖండములలోను సుమారు ౩౨ లక్షల భారతీయులు వ్యాపారస్థులుగానో, దుకాణదారులుగానో, కూలీలుగానో, ప్రభుత్వోద్యోగులుగానో, స్థిరనివాసముల నేర్పరచు కొనియున్నారు. ఖండములన్నిటియందును భారతీయుల సంబంధమే నాగరికతా వృద్ధికి కారణమైనదనుట విస్పష్టము.

మహమ్మదీయ రాకుమారుడు హిందువుగా మారుట

మధ్యయిండియాలో మసోజాస్టేటు పరిపాలకుని కనిష్ఠభ్రాతనవాబ్ జాదా, మహమ్మద్ హబీబ్ ఖాన్ అనువారు స్వచ్ఛందముగా, ఢిల్లీ ఆర్యసమాజభవనములో హిందూమతమును స్వీకరించిరి వినువందలమంది ప్రేక్షకులయెదుట, తాను వైదికమతమునందలి నమ్మకముచే స్వయముగా నీనామతమును స్వీకరించితిమని నవాబ్ జాదాగారు చెప్పిరి

బైబిలుసొసైటీ మేనేజరు కుమార్తె హిందూమత స్వీకారము

బెంగుళూరు నవంబరు ౧౪—

శ్రీమతి కాంతమ్మగారు బెంగుళూరు బైబిలుసొసైటీ మేనేజరుకుమార్తె ఇంటర్మీడియేటు తరగతి విద్యార్థిని ఈమె క్రైస్తవమతమునువిడిచిపెట్టి హిందూమతమును స్వీకరించిరి. శుద్ధికర్మ కాండ అంతా ఆర్యసమాజమువారిమందిరమున జరిగినది ఇది పూర్తియైనతర్వాత శ్రీమతి కాంతమ్మగారిని దొరరాజగారికిచ్చి వివాహము చేసిరి

[యు ప్రె]

గోలకొండ కథలసంచిక

చందాదారులకు	వెల	రు	౦-౦-౦
ఇతరులకు	,,	,,	-౨-౦

జనమాతృభాషాజ్ఞానములే
నిభారతీయుని
ఏమనవలెను?
అతనిని భారతీయుడని
చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తమానము
నిజాంరాష్ట్రములోని
జిల్లాలలోని ఆంధ్రుల
లో మాతృభాషకు
సాధనమగు గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 11. | Monday 23—11—1936 | No. 55

నెహ్రూగారు ఫిరంగుల కైనను జడియరు

టంగుటూరు ప్రకాశంగారి అభిప్రాయము

బొబ్బిలిలో నెహ్రూగారు ఉపన్యాసమిచ్చుచున్న సభలో జరిగిన దుండగమును గూర్చి టంగుటూరు ప్రకాశం పంతులుగారిచ్చిన ఈ అభిప్రాయము చదువదగినది –

"జరిగినస్థలమును మదరాసు ప్రభుత్వ ప్రధానమంత్రి బొబ్బిలిరాజాగారి రాజధాని నగరమగు బొబ్బిలిపట్టణము. చర్యజరిపినఘనుడు రాజాగారి ఖిల్లేదారుడు. అతిథిగావచ్చినవారు అఖిలభారత కాంగ్రెసు సంఘాధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూ. కావున జరిగిన చర్యను గూర్చిన వార్త భారతదేశమునందంతటను అలముకొనుటలో వెట్టివింతయేమియును లేదు ... రాజాగారికి నష్టము కలుగకుండ చేయుటకైనను ఖిల్లేదారుడు మిన్నకుండదగినది గాని అట్టియూహ అతనికి తోచలేదు. ఏనుగులనుమాత్రమే గాదు ఫిరంగులనుపయోగించినను జవహర్లాలుగారు భయపడువారు కారు

బొబ్బిలిలో నెహ్రూగారుపన్యసించుటకు కాంగ్రెసువారొకస్థలమును ప్రత్యేకముగా కొనినను అసలమునకు ప్రజలువెళ్లకుండ బొబ్బిలి రాజాగారి ఉద్యోగులు మార్గనిరోధమును కలిగించుటచే బొబ్బిలిలో ఉపన్యసించకుండపోవనని నెహ్రూగారు పట్టుబట్టిరి"

అప్పటికే ఆదేరోజు, అనగా ఈచిత్రకథజరిగిన ౧౪వ తేదిదాడు బలిజపేటలో జరిగిమండల రాజకీయసభలో జాతీయపతాకారోపణోత్సవమును జరుపుటకు ముందుగ అంగీకరించియున్నను, బొబ్బిలిలో సభనెట్లైన జరుపవలెననుపట్టు వెగ్గించుకొనుటకై బలిజపేటలో కూడిన లక్షమంది ప్రజలకు ఆశాభంగము కలిగించుటకైన వాడండిరని చెప్పి ప్రకాశంగారిట్లు చెప్పుచున్నారు, "బొబ్బిలిరాజాగారి ఉద్యోగులు ఏనుగులను తీసికొనివచ్చినను, సభలో రండోళ్లను వాయించినను గూడ బొబ్బిలిలో సభ జరిగినది నెహ్రూగారాసభలో ౨౦౦౦౦మందియెదుట ఉపన్యసించి అటనుండి బయలుదేరిరి"

బ్రిటనులో వెనుక ఇట్లే జరిగెను

అమెరికా సంయుక్తరాష్ట్రములవారికి బ్రిటను దొరతనమునకును వెనుక యుద్ధము జరిగినది ఆయుద్ధములో బ్రిటిషువారోడిపోయిరి. అమెరికా సంయుక్తరాష్ట్రములలో స్వతంత్ర ప్రజాప్రభుత్వమేర్పడెను అటుపిమ్మట జాతీయభావములేక విప్లవభావము బ్రిటనుయొక్క ఇక్కడి వలసదేశములలో వ్యాపించకుండచేయుటకును, అమెరికాకును వలసదేశములకును మధ్యనున్న అడవులను కాపాడుటకును నూరేళ్లక్రింద బ్రిటిషుప్రభుత్వమువారుగూడ నిదేపద్ధతి నవలంబించిరి బొబ్బిలి రాజాగారిటీవలనే బ్రిటనుదేశమునకు వెళ్లివచ్చిరి గాని, బ్రిటిషువారి అనుభవమును సరిగా తెలిసికొనజాలక పోయిరి.

* * * *

"చిన్నబిడ్డలు అలభ్యపదార్థములను కోరినపుడు తల్లిదండ్రులీయనిచో తాము చేయుపనివలనకలిగెడు ప్రమాదమును గుర్తించుటకులేని

జవహర్లాలును బెదరించుటకు

బొబ్బిలి దుండగము

జనులపైకి ఖిల్లేదారు ఏనుగుల తోలించుట.

నవంబరు ౧౫:—

బొబ్బిలికి పండితుడురాగానే స్థానిక కాంగ్రెసు నాయకుని ఇంటికి తీసికొనివెళ్లారు. బహిరంగసభను ఏర్పాటుచేయుటకు ఏట్టిఅవకాశమును ఇవ్వనందున వెంకటాచారి ఇంటిముందునుంచే ఉపన్యసించిరి మీటింగుస్థలం సమీపంలో ఏనుగులను డప్పులవాళ్లను ఉంచారు

నెహ్రూ ఉపన్యాసం పూర్తి అయ్యాక సాంబమూర్తిగారు పండితుని ఉపన్యాసమున తరజుమా చేయుటకు ప్రారంభించిరి. వెంటనే డప్పులమోత ప్రారంభమైనవి పండితుడుపోయి వాళ్లనుఆపమన్నారు కాని తరువాత ఖిల్లేదార్ సుందరపల్లి సత్యనారాయణగారు ప్రజలపైకి ఏనుగులనుతోలారు

చాలాఅల్లరి జరిగేలాఉంది. వెంటనే పోలీసువారుపోయి అల్లరినిఆపుచేశారు. పండితుడు వెళ్లినతరువాత పండితుడు వదలిన పూలమాలలను చీపురులకుకట్టి ఊరేగించిరి.

"పండితుని ఆంధ్రదేశ సంచారంచాలా జయప్రదంగానే జరిగిందని చెప్పాలి. కాని బొబ్బిలిలోమాత్రం చాలాఅల్లరులు జరిగినవి. కాని యీఅల్లరులవలన కాంగ్రెసుకే కొంతబలం చేకూరింది" అని జనవాణి వ్రాయుచున్నది

కాకినాడ. నవంబరు ౧౫ –

౧౪ వ తేదీ శనివారం ఉదయం ౭ గంటలకు గోదావరిజిల్లా వదలితునినుండి బయలుదేరి అనకాపల్లిమీదుగా విజయనగరం ౧౨-౩౦గంటలకుచేరి, అచ్చట భోజనమైనపిదప ౨ గంటలకు తిరుగ బయలుదేరి గజపతినగరం, సాలూరు, బొబ్బిలి, తుదకు పార్వతీపురం రాత్రి ౭ గంటలకుచేరి, అచ్చట బహిరంగసభలో నుపన్యాసమైనతర్వాత ౯-౫౫ గంటలకు నెహ్రూగారు జయపూరుకైలు ఎక్కిరి. ఎక్కుచు, బొబ్బిలిలో సంస్థానంవారు ఏనుగులను సిపాయీలనుపెట్టి మీటింగు విచ్ఛిన్నముచేసి దొమ్మికలుగజేయబోయిన ప్రయత్నమును గురించియు, పోలీసువారు దొమ్మిజరుగకుండ రక్షణకై సంసిద్ధముగానుండి గందరగోళము జరుగకుండ నివారించుటగూర్చియు, పండిత జవహర్లాలు నెహ్రూగారు తమ యభిప్రాయములను ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరికిట్లు చెప్పిరి —

"బొబ్బిలిలో నేడు నాకింట్లో మున్నటుండెడు రాష్ట్రములోని జమీందారీ స్థలములందలి దృశ్యములును, అచ్చట అవలంబింపబడిన నిర్బంధచర్యలును, నాకు జ్ఞాపికివచ్చినవి. మాచిన్నసభ బొబ్బిలిలో జరుగుచుండగా, రెండుడప్పులు [బాండులు] రెండు ఏనుగులు మాసభలో జొరబడుచున్నను తత్క్షణమే నేనచ్చటకువెళ్లి ఆపివేయుమని చెప్పినాను వారు వినలేదు. నాకు తెలియనికేకలేవో వేయుచు, నాచుట్టును దుండగీండ్లు [పోకిరీలు] వలె కనుపించినవారు కొందరుమూగిరి. అసలమునకు తేబడిన రెండుఏనుగులతోను, ప్రజలను చెదరించియో మర్దించియో చేయుటకు వాటిని తెచ్చినట్లు నాకు చెప్పినారు. అదృష్టవశాత్తు యిట్టిఘోరవిషయము జరుగలేదు పోలీసువారు జోక్యము చేసికొని దుండగీండ్ల పన్నుగడల నంతమొందించిరి డప్పులను ఆపివేయించిరి. ఏనుగులను మరలింపజేసిరి. ఆశ్చర్యమంతా చూచినా ఒకమోస్తరుగా బాగానేయున్నది సంచారపుబడలిక ఎక్కువగా నుండుటవల్ల నేనిప్పుడేమియు విశేషము చెప్పజాలను. కాని పోలీసువారు తమవిధిని చక్కగాను సమగ్రతతోను నెరవేర్చి ఇంకను అల్లరిజరుగకుండ జేసిరిఅని చెప్పవలెను"

నలోకజ్ఞానము వారికుండదు గాన వారిట్టి అఘాయిత్యములను చేసెదరు. బొబ్బిలిరాజాగారి ఉద్యోగులిపుడు చేసినపనిగూడ నటులనేయున్నది బుద్ధిలేనివారు చేయదగినట్టి నిరోధపద్ధతుల నవలంబింపవలెనని ఖిల్లేదారు మున్నగువారికి బొబ్బిలిరాజాగారేఇట్టిసలహానిచ్చియుందురని నేను నమ్మజాలను.

తెరచాటున నెవరో నుండవలె

"జమీందారులిప్పటివరకును రాజకీయములను పూర్తిగాబహిష్కరించియున్నారు గాని చాటుగానుండి కొందరువారిని ప్రోత్సాహపరచుటవలన విధిలేక వారిపుడు రాజకీయములలో ప్రవేశించిరి కాంగ్రెసును ఎదిరించుటవలననే భావికాలమున తమకుచాల మేలుకలుగునని వీరికినమ్మకముకలుగునట్లు తెరచాటున నున్నవారు బోధించిరి

బ్రిటిషువారిని మించినపని

"బ్రిటిషుప్రభుత్వము వారెన్నియో కఠిన శాసనముల నమలులోపెట్టి పడరానిపాట్లు పడినను, వారు కాంగ్రెసు నోడింపజాలక పోయిరి. అట్టిచో మనమెటుల కాంగ్రెసును ఓడింపగలుగుదుమని జమీందారులు వివేకముతో యోచించియుండదగినది గాని వారటుల చేయలేదు.

* * * *

జమీందారులేపాటివారు!!

"భారతదేశమున ౧౦౦ కి ౯౦ మంది రైతులే జమీందారులన్ననో చాల కొద్దిమంది. ఇట్టి జమీందారులు కాంగ్రెసునకును, ప్రజలకును ప్రతికూలముగా నుండునెడల జమీందారులకు అధికమగు నష్టము కలుగుననియెన్నటు వీరు తెలిసికొనజాలకపోవుట మిక్కిలి శోచనీయము. ఈరీతిగా కొంతకాలముపాటు జమీందారులీప్రతికూలపద్ధతినే అవలంబించునెడల తాము గొప్పపొరపాటు చేసితిమని అచిరకాలములోనె వారు తెలిసికొనగలుగుదురు– అంతవరకు వేచియుండ నక్కరలేకుండ నిప్పుడే జమీందారులలో వివేకోదయముకలుగగలదను నాశ నాకింకను గలదు.

బొబ్బిలిలో బొబ్బిలిరాజాగారి ఖిల్లేదారు మున్నగు నుద్యోగులు ఇపుడు చేసిన ఈచర్యవలన ఆంధ్రదేశమునందుమాత్రమే గాక భారతదేశమందంతటనుగూడ జాతీయభావములును, సామ్యవాదభావములును, మిక్కిలి హెచ్చుగా వ్యాపింపగలవు. కాన ఖిల్లేదారు మున్నగువారు జాతీయతకు గొప్పసహాయము చేసిరి. ఇందులకు భారతీయులందరును ఈయుద్యోగులకు కృతజ్ఞులుగ నుండవలెను."

విశాఖపట్నములో నిరసన సభ

విశాఖపట్నము, నవంబరు ౧౬

నిన్న సాయంకాలము సముద్రప్రక్కనున్న "బొబ్బిలిలోజరిగిన దౌర్జన్యమును ఖండించుటకు బహిరంగసభ జరిగినది. శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావుగారు, వారుస్వయంగా చూచిన బొబ్బిలిలో జరిగిన దౌర్జన్యప్రయత్నములను, ప్రజలకు తెలియజేసిరి. మరియిప్పుడు బొబ్బిలిసంస్థానం ఉద్యోగుల, అందులోముఖ్యముగ ఖిల్లేదారుగారిచర్యను కఠినముగా నిరసించుచూ మాట్లాడినపిమ్మట యీదిగువ వ్రాసిన తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

"అఖిలభారత కాంగ్రెసు మహాసభాధ్యక్షులైన శ్రీపండిత జవహరలాల్ నెహ్రూగారు బొబ్బిలిసభలో ఉపన్యసించు సందర్భమున, సంస్థానము ఖిల్లేదారుచేసిన అత్యాచారములను విశాఖపట్నం పురజనులు తీవ్రముగ గర్హించుచు అట్టి అత్యాచారములు జరిపినందున, శ్రీజవహరలాల్ నెహ్రూగారికిని, జిల్లాప్రజలకును యావద్భారత దేశమునకును, తక్షణమే సంస్థానోద్యోగుల తరఫున బొబ్బిలిరాజావారుక్షమాపణ కోరవలెనని తీర్మానించుచున్నారు"

[ఆంధ్ర]

మహారాష్ట్రపత్రికనుండి ధరావతు రు ౩౦౦౦ నిజాం ప్రభుత్వమును విమర్శించినందుకు

నాగపూరు నవంబరు ౧౭

సంస్థానములోని హిందువులను బాధపెట్టుచుండిరను ఆరోపణను ఆధారముచేసుకొని నిజాంప్రభుత్వ విధానమును ఖండించు వ్యాసములను "మహారాష్ట్ర"పత్రిక ౮-౮-౪౫, ౧౫-౧౨-౩౫, ౫-౪-౩౬, ౧౯-౪-౩౬, ౩-౫-౩౬ సంచికలలో ప్రచురించిన నేరమునకు రు ౩౦౦౦ ధరావతుకోరుచు, పత్రిక సంపాదకుడగు ఒగలెగారికి జిల్లామేజస్ట్రేటు స్థానిక ప్రభుత్వపు ఉత్తరువు నొటీసుదయము జారీచేసిరి.

[యుప్రె]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.

బొంబాయి అల్లరులు

గతమంగళవారమునుండి నిన్న శనివార ముదాకా బొంబాయిలో అల్లరులపరిస్థితి ఎట్లుండెనో ఈ క్రింద తెలుపబడుచున్నది —

౧ దీపావళినాడు బొంబాయి వర్తకసంఘమువారు హోంమెంబరుగారికి దుర్నయములు వారు ప్రయత్నములు సల్పుటకై విజ్ఞప్తి నిపంపగా తగు ప్రయత్నము చేయబడునని హోం మెంబరుగారు చెప్పిరి. ఆర్మీ మిలిటరీ సైనికులు రప్పింపబడి వీధులలో ముఖ్యముగా పంథుదగాజరుగు ప్రదేశములలో కాపుండెడిరి పోలీసువారు లారీలలో సాయుధులై నగరమంతయు పహరాయించుచుండిరి చాలవరకు శాంతి నెలకొల్పిరి కొంతమంది రక్షకభటాదికోపులు చిన్న మోటారులలో సాయుధులైనయితువు రక్షకభటులతో తరుచుగా పట్టణమునందు అల్లరులు జరుగు స్థలములందు తిరుగుచుండిరి అందు మూలముగా చాలవరకు శాంతి నెలకొల్పబడెను కాని నల్లబజారులో ఒక హిందువుడు కత్తితో పొడువబడెను వెంటనే మరియొక మహమ్మదీయునిపై రాళ్ళు రువ్వబడెను అల్లరులు జరుగుటకు మూలకారణమను అనుమానముపై పోలీసువారు ౧౨ గురను అరెస్టుచేసిరి

దీపావళినాడు హిందువులకు ముఖ్యమగు పండుగగుటచేతను మహమ్మదీయులకు శుక్రవారమగుటచేతను చాలవరకు అల్లరులు జరుగలేదు.

గవర్నరుగారును నిసతియు మోటారులో ముఖ్య అల్లరులుజరిగిన స్థలములన్నిటిని చుట్టివచ్చిరి వారిరాక ప్రజలకందరకు ఎంతో సంతోషకరమయ్యెను

భెండీబజారులో ఒక హిందువుని బట్టలదుకాణమునకు మహమ్మదీయులు నిప్పంటించిరి సుమారు ౨౦ వేలరూపాయలనష్టము కలిగెను అగ్నిమాపక యంత్రమువారు ఈ అగ్నిప్రమాదము యితరదుకాణములకు వ్యాపించకుండ బహుప్రయాసముతో నివారించిరి

బొంబాయి పోలీసుకమిషనరీగారు యికముందు ౧౫ దినములవరకు ఎవరును, కత్తులు, లాఠీలు, బాకులు మొదలైనఆయుధములను ధరించగూడదని కఠినముగా ఉత్తరువుచేసిరి

మాటుంగావద్ద ఛామోలియందు హిందువులును ముసల్మానులును, యిరుపక్కల ౨౦౦ మంది చాల తీవ్రముగా కొట్లాడుచుండగా పోలీసువారు తుపాకుల నుపయోగించునంతవరకు గుంపులాగలేదు తరువాత ౪౦ మంది హిందువులును ఒక్క మహమ్మదీయుడును అరెస్టుచేయబడిరి.

అల్లరులమూలమున హిందువులయిండ్లలో పాలుపోయుచున్న మహమ్మదీయులు సమ్మెచేసి నిరాకరించిరి అందువలన ఒకదినమువరకు పురమునందు కొందరికి పాలుదొరకలేదు. మరుసటిదినము హిందువులు అయాప్రాంతములలో ౩౦ పాలదుకాణముల నేర్పరచిరి తరువాత కొందరు పార్సీల పాలవారలు [పాలమ్మువారు] కలసి కుమాఘానము చేసుకొని సమ్మెనంతమొందించిరి పాలవారిఁదరకు తగినరక్షణ నేర్పాటుచేయ సంకల్పించిరి. మోటార్లలో బళ్లి పాలు విక్రయించుచున్నారు

ఈనాటి వరకు బొంబాయి నగరమున హిందూమహమ్మదీయ కలహము పూర్తిగా చల్లారినదని చెప్పవచ్చును.

ఇంకా పోలీసు బందోబస్తు ఉన్నది, [illegible] [illegible] మోటార్లలో చనిపోయినవారు [illegible] మంది గాయపడినవారు [illegible] అరెస్టుచేయబడినవారు ౨౦౦౦ సుమారు [illegible]

స్పెయినులో విద్రోహుల బీభత్సము

గతసోమవారమునుండి మొన్నశుక్రవారము వరకు జరగిన స్పెయిను అల్లరులస్థితి ఈక్రింద నిచ్చుచున్నది —

మాడ్రిడ్ పట్టణము భయంకరమైన నాశనము నొందుచున్నది వీధులలో ఎక్కడచూచినను శిథిలములైన భవనములే గొప్పగొప్ప రాజకీయభవనములు, కార్యాలయములు బాంబులచే ధ్వంసముచేయబడినది యింకను విద్రోహుల విమానములు పట్టణముపై తిరుగుచు బాంబులు వేయుచునేయున్నవి

జర్మనీ, ఇటలీప్రభుత్వములు, జనరల్ ఫ్రాంకోగారి ప్రభుత్వము నొప్పుకొనుటకు అభిప్రాయమునిచ్చుచున్నవి ఇంతవరకే స్పెయినునందలి చాలభాగము జనరల్ ఫ్రాంకోగారికి వశమై అతని పరిపాలనమునకు లోబడినది మిగిలిన కొంచెముభాగము యికనేమి నోరెత్తుటకు వీలులేని స్థితియందున్నది ఫేసిస్టుప్రభుత్వమువారు జనరల్ ఫ్రాంకోను రాజ్యపరిపాలన విషయముల చార్జిపుచ్చుకొనుటకు ఒడంబడిరి ద్రోహుల మరంతిములచే పట్టణమంతయు గగ్గోలుచేయుచుండెను. చాలమంది చనిపోయిరి తెల్లవారిన తరువాతచూడగా యింకను కొన్ని భవనములు తగులబడుచునే యుండెను విద్రోహులు ముఖ్యముగా యుద్ధమంత్రాలోచన భవనమును, పోస్టాఫీసులు, స్పెయిను బ్యాంకును ముట్టడించిరి విద్రోహులు యూనివర్సిటీభాగమును ముట్టడించి చాలగృహములను పట్టుకొనిరి విద్రోహులయొక్క రెండుట్యాంకులను పట్టుకొని ప్రభుత్వమువారు దానియందున్న వారును ఖైదీలుగా చేసిరనిమ్మాడ తెలియుచున్నది మాడ్రిడ్ ప్రజలు మొదట భయపడినట్లుగాక యిప్పుడు ఒహుమెలకువతో విద్రోహులనుండి అపదను తప్పించుకొనుచున్నారు

జనరల్ ఫ్రాంకోగారు స్పెయినుయొక్క తూర్పుసముద్ర తీరమున విదేశీయులవాణిజ్య నౌకలేవియు రాకుండునట్లును అట్లువచ్చినయెడల తమ అంతఃకలహ కారణమువలనకలుగు నష్టములకు తాము బాధ్యులు గారనియు బ్రిటిషు జర్మనీ ఇటలీ ఫ్రాన్సు మొదలైనవారిని హెచ్చరించిరి వీరిఅభిప్రాయమేమనగా స్పెయిను ప్రభుత్వమునకు యితరదేశములనుండి ఏవిధమైన సహాయమురాకుండ అరికట్టుట, ప్రభుత్వాధికారమునకులోబడియున్న రేవులనుయుద్ధనౌకలను భూమిమీదినుండి, సముద్రమునుండి ఒకేమారి ముట్టడించి వశపరచుకొనుట ఈసందర్భమున జనరల్ ఫ్రాంకోగారు పైప్రకటనచేసిరి స్పెయిను తూర్పుతీరమున ముఖ్యముగా, టార్రగోనా, వాలెన్షియా, యాలికాంటె, కార్తగోనా ప్రదేశములు వ్యాపారమునకు, విదేశీయులరాకపోకలకును నిషేధ్యములనివారు తెల్పియుండిరి బార్సిలోనాలోయున్న జర్మనీ, ఇటలీల నౌకలన్నిటిని ఆయాప్రదేశములు వదలివెళ్లుటకు ప్రార్థించిరి

ఈవిషయమునుగూర్చి బ్రిటిషువారు తమవర్తకనౌకలకు తెలియపరచుటకు ఏర్పాటుగావించునట్లును, ఫ్రాన్సువారింకను యీవిషయమును విచారించుచున్నట్లును తెలియుచున్నది

నైజాం రైల్వేబస్సుల అధికారులకుసూచనలు

అధికసంఖ్యాకులచే వినబడు రెండవపిర్యాదేమన హైద్రాబాదునుండి జిల్లాలకుపోవు బస్సులు ఎక్కడ నిలబడవలెనో అక్కడ నిలబడవు "కోరినచోట నిలబెట్టబడును" అని బోర్డులుపెట్టబడియున్నవి జిల్లాలకుపోవుబస్సులు నిలబెట్టుస్థలములు సరిగా తెలియునట్లులేవు అని అనేకులు ఫిర్యాదుచేయుచున్నారు

ఇంకొకఅభిలాషఏమన, ఎప్పుడు హైదరాబాదునుండి బస్సులు లింగంపల్లివరకేవచ్చి అక్కడినుండి మరలిపోవుచున్నవి వాటినిపటాన్‌చెర్వు సంగారెడ్డివరకుగూడా నడిపించుట అవసరము. ఒకవిద్యార్థి

ఉస్మానియా తెలుగుమండలి

మండలి బహుమతి పొందినవారు

మార్ కపొంక్ష

ఇదివరలో మా మండలిపక్షమున జరుపబడిన నాటకపోటీపరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థబహుమానములు వ॥ ఇ వెంకటేశ్వరరావు కె.వి భూపాల్‌రావు, బి.వి రంగారావు, తిరుమలాచార్లుగారికి ఇచ్చునట్లు నిర్ణయించనైనది

మామండలి వార్షికోత్సవము ౧-౩-౪౬, ౩-౩-౪౬వ తేదీలందు జరుపుటకు నిశ్చయింపబడినది ఆసందర్భమున వ్యాసరచన, వక్తృత్వ పోటీపరీక్షలు జరుపబడును ప్రథముడుగ వచ్చువారికి వెండిగిన్నెయును, ద్వితీయులకు రజితపతకములును నివ్వబడును ఈపోటీలో చేరదలచువారు యీదిగువ నిబంధనలకులోబడి తమపేరులను మాకు పంపగలరు

వక్తృత్వ పోటీపరీక్షనిబంధనలు

౧ నైజాంరాష్ట్ర ప్రభుత్వమువారి విద్యాలయపు విద్యార్థులుమాత్రమే పోటీచేయనర్హులు

౨ ఉపన్యాసవిషయము [Extempore] భాష తెలుగుమాత్రమే

౩ అభ్యర్థులు తమనామధేయములు ౨౫ జైల్ ౧౩౪౬లోగా మాకు పంపవలెను

౪ రెడ్డివసతిగృహములో ౧-౩-౪౬న సాయంత్రము ౪ గంటలనుండి ౬ గంటలవరకు జరుపబడును

వ్యాసరచన పోటీనిబంధనలు

౫ నైజాంరాష్ట్ర ప్రభుత్వమువారి విద్యాలయపు విద్యార్థులుమాత్రమే పోటీయనర్హులు

౬ అభ్యర్థుల నామధేయములను ౨౧ జై ౧౩౪౬ వరకు మాకు చేరవలయును

౭ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సుకళాశాలలో ౨౩-౨-౪౬న ఉదయము ౯½ గంటలనుండి ౧౨ గంటలవరకు జరుగును

కె.వి భూపాల్‌రావు
ఉపాధ్యక్షులు
తెలుగుమండలి, ఉస్మానియావిశ్వవిద్యాలయము

౧౫-౨-౪౬

శ్రీజీనరత్నా జ్ఞాన ప్రచారక మండలి, హైద్రాబాదు (దక్షిణ)

మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్రాగ్రామమందు జరిగిన అనాథవిద్యాలయం, వార్షికోత్సవమునకు రమ్మని కోరబడినందున యీ మండలి (గత ౪-౧౧-౩౬నాటి సాయంత్రము) స్వంతలారీలో మేనేజరు మాధవరావుగారు ప్రచారకులు సత్యనారాయణమూర్తిగారు, భజనపార్టీతో (భోజనసామగ్రి, దగ్గరాలతో సహా) బయలుదేరి యీక్రింద కనబరచిన గ్రామములలో భజన, మాజిక్‌లాంతరు ప్రదర్శనములు చేయుచు దేవరకద్రా ౧౨-౧౧-౩౬ నాటికి చేరుకొనిరి అన్నిచోట్ల ప్రేక్షకులకు శ్రీమూర్తిగారు తెలుగుభాషలో ఉపన్యసించుచువచ్చిరి

గ్రామములు -పాలమాకుల ప్రేక్షకుల సంఖ్య సుమారు ౩౦౦ ఫరూఖ్‌నగర్ ౭౦౦౦ బాలానగర్ ౫౦౦ రంగారెడ్డిగూడెం ౧౦౦౦ గంగాపురం ౧౦౦౦ అత్మకూరుసంస్థానము ౧౫౦౦ దేవరకద్రా ౨౦౦ రాత్రిపూట ౧౦ నుండి ౧౦ వరకు జరిగెను

మాజికులాంతరు ప్రదర్శనములలో అహింసాధర్మము, మద్యపాననిషేధ ప్రచారకములగు పెద్ద చూపబడినవి పదిరోజుల ప్రయాణము జరిగినది అన్నిరకముల జీవదయా సాహిత్యము పుస్తకములు, కరపత్రములు, వాలుపోస్టర్లు ఉచితముగా పంచిపెట్టబడినవి

మేనేజరు
శ్రీజీనరత్నా జ్ఞానప్రచారకమండలి

తీసుకొనగూడనివన్ను తీసికొనుచుండుట

జనగామ ౧౦ జై ౧౩౪౬న.
కాలస్థితి

జనగామ తాలూకాలో అనేకగ్రామములలో గడచినవారం ఒకరాత్రి అయిదుఅంగుళముల వర్షము కురియుటవలన అన్ని చెరువులు కుంటలు నిండినవి కొన్నిగ్రామములలో కుంటలునిండి కట్టలు తెగిపోయినవి. కలిచేనలు మునిగిపోయినవి ఈవర్షము రబ్బీపంటలకు అవసరమని సూచించబడుచున్నది.

పారిశుద్ధ్యము

జనగామలో కొన్నినెలలనుండి పారిశుద్ధ్యపు ఏర్పాట్లు చాలా వరకుగనే చేయబడుచున్నవి కొత్తసిబ్బందిసంఖ్య ఎక్కువచేయబడినది. మార్కెట్టు కట్టడము జరుగుచునేయున్నది. దీపములు పెట్టుచున్నారు కాని ముఖ్యగ్రామములో వెలుతురు తక్కువగా వున్నట్లు సూచించబడుచున్నది ఈసంవత్సరము కొందఱ్ఱా మహానాలలో రెండువందలు తక్కువచేయబడి నాలుగువేలకు గుత్తాయివ్వబడినది, కానీ గుమారికి కచ్చడాలకు గుర్రాలకుగూడా మహానాలు తీసుకొనుచున్నారు నివేదికలో సరిహద్దులలోనుండి వెళ్లిపోయేడిబండ్లకు మహానాలు తీసుకొనకూడదని వ్రాసియున్నది కాని వీటిమీదకూడా మహానాలు తీసుకొనబడుచున్నట్లు చెప్పబడుచున్నది

ధరలు

ధాన్యముల ధరలు గడచినవారముకంటె తగ్గిపోయినవి గతసంవత్సరము రూపాయికి ౪౫, యీసంవత్సరము ౪౦

మార్కెట్లుశాసనము అమలు

ధర్మాబాదు, ౯ జై ౧౩౪౬న

ధర్మాబాదు నాందేడుజిల్లాలో [illegible] జాగీరుగ్రామము ఊరు నైజాంరైల్వే [illegible] మునైన ఒకస్టేషనుఊరు ఇక్కడ ప్రతి [illegible] రము ఎన్నిరోజులకుల వ్యాపారము జరుగుచుండును ఇక్కడ ధాన్యపుమార్కెట్టు, [illegible] మార్కెట్టులశాసనము [illegible] ది అమలులోనున్నది. జాగీరువారిచే [illegible] ములో వెలుతురు, నీళ్లఏర్పాటు చేయుటలేదు టపాఖానముందర పాయఖానులేనందున వానలో టపాఖానాకు పనిమీదవచ్చువారలకు చాలకష్టముగానుండునని విన్నవించుకొనినారు

దీపములు సరిగాలేవు

అసిఫాబాదు ౯ జై ౧౩౪౬న

శీతోష్ణస్థితి బాగుగానున్నది పారిశుద్ధ్యము బాగున్నది అప్పటికి చిన్నచిన్నగల్లీల శ్రద్ధవహించవలసియుంటుంది పెద్దపెద్దవీధులలో కందిల్లు వెలిగించబడును కాని చాలా అవసరమైనచోట్లు వెలుతురులేదు మౌల్వీ అహమదుల్లాఖాన్ సాహెబు మజ్‌నూరు జగత్యాల తహసీలుదారుగారు యిక్కడికిమార్చబడి వచ్చియున్నారు ఇక్కడి తహసీలుదారు ఖాజాఖాన్ రౌడీగారు అసిఫాబాదు మదదుగారుమార్చబడి గాపోయినారు మౌల్వీ అజీజ్ అహమదుగారు మదదుగారుమాలుగా మధిరకుపోయినారు, [illegible] వారికి వకీళ్లు యితరజనులుకలిసి విందు ఇవ్వదలచుకొనిరట కాని వారు అట్టిదాన్ని ఒప్పుకొనలేదట

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో [illegible] ఖాతానంబరు తెలుపవలెను. జవాబు ఇవ్వబడదు తమ [illegible] మేనేజరు పేర వ్రాయవలెను

క్రొత్తబరారు ఒడంబడిక

మ.ఘ.వ. నిజాంగారికి మధ్యరాష్ట్ర గవర్నరుకు మధ్య లేఖలు

జబలుపూరు, నవంబరు ౧౯

బీరారుఒడంబడిక సందర్భమున మధ్యరాష్ట్రపుగవర్నరు మ.ఘ.వ. నిజాం గారికి ఈక్రింది తంతివార్త పంపిరి:—

“బీరారు ఒడంబడిక పరిష్కారమైనందుల కు మధ్యరాష్ట్రము, బీరారు ప్రభుత్వముతరపున నేను మిమ్ము అభినందించుచున్నాను. బీరారులో మీయన్నరాజ్యములోని ప్రజల యోగక్షేమము విషయమై ఈరాష్ట్రియప్రభుత్వమువారు తమ విధ్యుక్తధర్మమును నిర్వర్తించెదరు.” ప్రభువుగారీక్రింది ప్రత్యుత్తర మొసంగిరి:—

“మధ్యరాష్ట్రము, బీరారు ప్రభుత్వము తరఫున మీరుపంపిన అభినందనములకు కృతజ్ఞుడను. బీరారులోని మాప్రజల క్షేమమునకెట్టి అటంకముకలుగదను గట్టినమ్మకము నాకుగలదు. హైదరాబాదుప్రజలకు, బీరారులోని మాప్రజలకు ఎక్కువమైత్రి కలుగుటకుగాను నేనుమిమ్ము మీకుటుంబమును ఆహ్వానించెదను.

—

సికిందరాబాదు, నవంబరు ౨౨

“సంస్థానమునందున్న ప్రజలలో ఉర్దుమాతృభాషగా నున్నవారు ౯ వవంతు అందుచే మిడిల్ హైస్కూళ్లలో ఉర్దులో మాత్రమే విద్యనేర్పుట అన్యాయము. సంస్థానప్రజల మాతృభాషలైన తదితర భాషలలోగూడ విద్యగరుపవలెను. విశ్వవిద్యాలయ తరగతులలో ప్రభుత్వముభాషయైన ఉర్దుభాషయందుమున విద్యగఱుపవలెను. ప్రభుత్వముయొక్క ప్రస్తుత విద్యావిధానమువలన హిందువులయభివృద్ధికి అటంకమేర్పడినది.”

అని వైద్యగారుప్రజాపక్షవిద్యామహాసభలో తమఅధ్యక్షోపన్యాసమునవుడివిరి. సంస్థానమున నిర్బంధప్రాథమికవిద్యను రజతోత్సవమునుండి అమలునందుంచవలెనని విన్నవించిరి.

—

పాకీవాండ్రసమ్మెచే వారల కోరికలుతీరుట

జబలుపూరు, నవంబరు ౧౯

సమ్మెకట్టెదమని బెదరించినందున పాకీపనివాండ్రు కోరిన ప్రధానాంశములకు మునిసిపాలిటీవారు నేటిసమావేశమున ఆమోదించిరి. వేతనములను ఎక్కువచేయుట, దినమునకు ౯½ గంటలుమాత్రమే కొలువునందుంచుట, ప్రసవసమయమున నెలరోజులు సెలవిచ్చుట, ఆదివారము ఒకపూటసెలవిచ్చుట, పనివాండ్రనందరిని కొలువునచేర్చుకొని సరిగా ఆదరించుట మున్నగుకోర్కెలను సభవారుఆమోదించిరి. ఇందులకు పాకీవాండ్రు సంతసమును వెల్లడించిరి.

—

రాజా ధనరాజ్‌గిర్జిగారు.

వివేకవర్ధని మైదానములో కీ. శే. వామన్నాయకుగారి వియోగముచే హైద్రాబాదు నగరమందలి ౧౦౩ ప్రజాసంస్థలకు గలిగిన శోకమును తెల్పుటకు జరిగినసభకు, అధ్యక్షతవహించినవారు శోకతీర్మానమును కీర్తిశేషుని కుటుంబమునకు అందజేయుటకు వీరికి అధికార మీయబడెను.

శ్రీ నిజాంరాష్ట్ర ఆర్యవైశ్యసమావేశము

శ్రీ నిజాంరాష్ట్ర చతుర్థ ఆర్యవైశ్య సమావేశము ౧౦వ ౧౩౪౬ ఫసలీ ఆదివారంనాడు సాయంకాలము ౪ గంటలకు ఉస్మాను గంజులో శ్రీయుత బిజ్జాల లక్ష్మయ్య పద్మారామయ్యగారి దుకాణములో శ్రీయుత కొండాపురపు లక్ష్మయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతక్రింద జరిగెను.

ప్రార్థన, అధ్యక్షునిఎన్నికల తర్వాత శ్రీయుత తేలుకుంట వెంకటేశ్వరరావు హైకోర్టు వకీలుగారు ధర్మవీర వామన్ నాయకు జాగీరుదారుగారి అకాలమరణముగురించి చెప్పిరి. వారి ఆత్మశాంతియు, వారికుటుంబమువారికి దుఃఖోపశమనమును ప్రసాదింప సభికులందరులేచి రెండునిమిషములు భగవంతుని ప్రార్థించుచు తీర్మానించిరి.

తర్వాతవరుసగా కల్వకుంట్ల ఈశ్వరయ్యగుప్త, మాకం తిమ్మయ్యశ్రేష్ఠి, కల్వకుంట్ల చంద్రసేనగుప్త, జవ్వాజి సుబ్బారాయగుప్త సిద్ధాంతి, మంచికంటివీరయ్యగుప్త, వేలూరు దూర్వాసులు, తేలుకుంట వేంకటేశ్వరరావుగార్లు ఉపన్యసించిరి. ఉపన్యాసములలో దీపావళి, విద్యవలనిలాభములు, వైశ్యులలో స్త్రీలకు బాలికలకు విద్యచెప్పించవలసిన అవసరము, వైశ్యవిద్యార్థివసతిగృహ స్థాపనావసరము, వైశ్యపఠనమందిర స్థాపనావసరము, వైశ్యసంఘ స్థాపన, వైశ్యులధనమును సప్తాహాలు మున్నగువాటిలో వృథావ్యయము చేయక మొదట స్వకులాభివృద్ధికై వినియోగించవలసిన ఆవసరము—ఇవి నొక్కిచెప్పబడినవి. లింగన్నగుప్తగారు దీపావళిభిక్షకై వచ్చు బీదవిద్యార్థులకు తగినసహాయము చేయవలసినదిగ కోరిరి.

అధ్యక్షులవారువారు తమ అంత్యోపన్యాసములో అది నాల్గవసభయనియు, ఇకమాటలు చాలించి కార్యమునకు దిగవలెననియుచెప్పిరి.

అందరికి కృతజ్ఞతావందనములతో సభముగిసెను.

ఉద్యోగ విషయములు

మున్సఫీ అధికార్ల మార్పులు

—

ఈదిగువ మున్సఫీఅధికార్లను వేరేస్థలములకు మార్చిరి.

౧. శ్రీయుత బస్వంతరావు ఘాటేగారిని బోధనుండి కల్లంనకు, ౨. శ్రీయుత నాగేశ్వరప్రసాదుగారిని కల్లం నుండి ఒస్మానగరునకు, 3, మౌల్వీ వలీఉల్లాగారిని ఒస్మానగరునుండి కరీంనగరమునకు, ౪. మౌల్వీరియాజొద్దీను అహమదు గారిని కరీంనగరము నుండి నిర్మలకు. ౫ మౌల్వీ షిహాబుద్దీన్ గారిని నిర్మలనుండి బీదరుకు, ౬. మౌల్వీ మిర్జాగులాం దస్తగీరు గారిని బీదరునుండి నాగరుకర్నూలుకు, ౭ మౌల్వీ అహమదుషఫీగారిని నాగరుకర్నూలునుండి అందోలునకు. ౮. మౌల్వీ అజీజ అహమదుఖాన్ గారిని అందోలునుండి మిర్యాలగూడెమునకు, ౯. మౌల్వీ అబ్దుల్ వాహెద్ గారిని మిర్యాలగూడెం నుండి కల్వకుర్తికి. ౧౦. మౌల్వీ షాఫీ మహమ్మదుఇస్మాయిలుగారిని కల్వకుర్తినుండి ఒలోలికి, ౧౧. మౌల్వీ సయీదొద్దీన్ గారిని ఒలోలినుండి కన్నటునకు. ౧౨. మౌల్వీ నజీరుద్దీన్ గారిని కన్నటునుండి బోధనకు.

—

అనుకూలమైన దరలకు ధాన్యమునమ్మవీలులేదు

అంకుడాచిట్టీలనిబంధనచే రైతుకుచిక్కు

—

ఈప్రాంతమున కొద్దిసంవత్సరములనుండి పట్టేదారులు మున్నగు కాస్తుకారులనుండి సాహుకారిచిటీని పట్వారీలుతీసుకొని కాస్తుకారులకు కోయుటకు అజ్ఞయిరురు. లేకున్నచో నష్టపడినసరియే. కోయనివ్వరు. సాహుకార్లవద్ద అంకుడాచిటీకొరకు రైతుపోయినయెడల సాహుకార్లు ధాన్యముపోయునిది అంకుడా వ్రాసియిచ్చెదరు. దానిచే రైతు వారలు అడిగినధరకు ధాన్యముపోయుటకుఒప్పుకొని చిటీతీసుకొనివచ్చి ఇచ్చుట సంభవించుచున్నది. ధాన్యము రైతు ఇంటికితెచ్చుకున్నతరువాత రెండు నెలలవాటికి సర్కారుకిస్తురకం వసూలుచేయుదురు, ఇంతగడువు కిస్తుకున్నను పైకారణముచే రైతు ధాన్యమును ఇష్టమైనధరకు విక్రయించుటకు వీలులేక నష్టమునకు మరియింతగురియగుచున్నాడు. పటేలుపట్వారీలకు రైతులనుండి అంకుడాచిటీ తీసుకొననిది పంటనుకోసుకొనకుండ నిర్బంధింపుటకు సర్కారునిబంధ ఉన్నదో లేదో తెలియుటలేదు. పట్వారీలనడిగినచో తెలియనివ్వక బాధించుచున్నారు. గాన యట్టినిబంధన ఉన్నదియు లేనిదియు కేంద్ర సంఘకార్యదర్శులు పత్రికాముఖమున తెలియపరచుట భావ్యము.

— ఒక శంకరంపేటపౌరుడు.

మ. ఘ. వ. నైజాం స్టేటు రైల్వే

నోటీసు

నెం 34 మరియు 36 మీటర్ గేజ్ ప్యాసింజరుబండ్లు జానంపల్లి స్టేషనియందు ఆగుట.

1 వ డిసెంబరు 1936 తేదిమొదలుకొని నెంబరు34 హైద్రాబాద్ మీటర్ గేజ్ మన్మాడ్ ప్యాసింజరుబండియును, నెం. 36 రు శికింద్రాబాద్ ద్రోణాచలం ప్యాసింజరుబండియు, జానంపల్లి స్టేషనియందు, శికింద్రాబాద్ మన్మాడ్ మరియు హైద్రాబాద్ మీటర్ గేజ్ ద్రోణాచలం సెక్షన్లలోని స్టేషన్లకుపోవు ప్రయాణీకుల సౌకర్యముకొరకు ఆపబడును.

ఆదినమునుండే నెం. 34 రు ప్యాసింజరు హైద్రాబాదునుండి 7-౦ గంటలకు బయలుదేరునది గం 6—57కున్ను, నెం 36 ప్యాసింజరు శికింద్రాబాదు నుండి గం 7-15లకు బయలుదేరునది గం 7-10ల కున్ను బయలుదేరును.

ప్రయాణీకులు సుమారు ఒక అరగంట రైలు బయలు దేరుకాలమునకు ముందుగా స్టేషన్ వద్ద తయారైయుండవలయును. బండి బయలుదేరుటకు 5 నిముషములుముందు టిక్కెట్లుగాని లగేజీలుగాని బుక్కుచేయబడవు.

శికింద్రాబాదు
నవంబరు 1936

ఎ. వాట్సన్
Offg. Chief Trans. Supdt.